17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం | 23 జనవరి 2024 | పేజీలు 12

# జిల్లా ఓటర్లు 19,94,544

- పురుష ఓటర్లు 9,88,176, మహిళా ఓటర్లు 10,06,123, థర్డ్ జెండర్ ఓటర్లు 245
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఫిర్యాదులు ఎలాంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాం
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా జిల్లాలో 19,94,544 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు.సోమవారం అనంతరం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఎన్నికలపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. తుది ఓటర్ల జాబితాను వారికి అందజేశామన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో కూడా తుది ఓటర్ల జాబితా ప్రచురించామన్నారు. జిల్లాలో జనవరి 22వతేదీ నాటికి ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా పురుష ఓటర్లు 9,88,176 మంది,

మిగతా 3లో

## రేపు ఉరవకొండకు సీఎం జగన్

- నాలుగవ విడత 'వైస్సార్ ఆసరా' సొమ్ము విడుదల చేయనున్న ముఖ్యమంత్రి
- ఏర్పాట్లలో అధికారులు బిజీ.. సిద్ధమైన హెలిప్యాడ్
- సభా ప్రాంగణం వద్ద ముమ్మర తనిఖీలు
- యుద్ధప్రాతిపదికన విద్యుత్ లైన్లు, రోడ్డు మరమ్మతులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉరవకొండకు రానున్నారు. నాలుగవ విడత వైస్సార్ ఆసరా సొమ్మును బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. సీఎం పర్యటనకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడా చిన్న లోపం కూడా తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. జూనియర్ కాలేజ్ మైదానంలో హెలీప్యాడ్ ఇప్పటికే సిద్ధం చేశారు. హెలిప్యాడ్ నుంచి బైపాస్ మీదుగా భారత్ పెట్రోల్ బంకు సమీపంలోని సభా స్థలి వరకు దారి పొడవునా బారికేడ్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ పనులు శర వేగంగా సాగుతున్నాయి. సీఎం సభ విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్తున్నారు.

**ముమ్మర తనిఖీలు :** సభా ప్రాంగణం వద్ద భద్రతలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సీఎం భద్రతా అధికారులు జిల్లా ఎస్పీ అన్బురాజన్ ను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్పీ



హెలిప్యాడ్ సభా ప్రాంగణం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా బందోబస్తు చేపడుతున్నారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణంలో పోలీసులు డాగ్ స్క్వాడ్, మెటల్ డిటెక్టర్ లాంటి ఆధునిక పరికరాలతో తనిఖీలు నిర్వహించారు.

**ఏర్పాట్ల పరిశీలన.. పనులు వేగవంతం చేయండి :** సీఎం సభ ఏర్పాట్లను సోమవారం సీఎం కార్యక్రమాల కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వర రెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి, కలెక్టర్ గౌతమి, జేసీ కేతన్ గార్గ్, ఎస్పీ అన్బురాజన్, యువనేత వై. ప్రణయ్ రెడ్డి, వైఎస్సార్సీపీ నేతలు పరిశీలించారు. భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**సీఎం పర్యటనకు హెలికాప్టర్ ట్రయల్ రన్**

వైస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో హెలికాప్టర్ ముందస్తుగా ట్రయల్ రన్ నిర్వహించారు. సోమవారం తాడేపల్లిలో బయలుదేరిన హెలికాప్టర్ ఉరవకొండ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన హెలీపాడ్ వద్ద ల్యాండ్ అయింది. హెలికాప్టర్ రావడంతో చుట్టుపక్కల వారు ఆసక్తిగా తిలకించారు. హెలీపాడ్ నుంచి సభాస్థలి అయిన భారత్ పెట్రోల్ సమీపం వరకు సీఎం కాన్వాయ్ ట్రయల్ రన్ చేశారు. సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలసిల రఘురాం, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి, మీటింగ్ అబ్జర్వర్ ఎంఆర్సీ రెడ్డి,పోలీస్ అధికారులు వీటిని పర్యవేక్షించారు.



## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**

**పుట్టపర్తి మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ బాబు అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ వినతుల స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్ల పురోగతిపై డిఆర్వో కొండయ్యతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్షా నిర్వహించారు.ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయని ఆరా తీశారు.గ్రౌండ్ ను పరిశీలించి ఏర్పాట్లకు ప్రణాళికలను రూపొందించుకున్నామని ఈ మేరకు పనులు మొదలు పెడతామని అధికారులు తెలిపారు. స్టాళ్ళను ఆకర్షణీయంగా, వినుత్నంగా ఏర్పాటు చేయాలన్నారు. వేదికను అందంగా అలంకరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు,

మిగతా 02



## జగన(అ)న్నే నా ధైర్యం...

**కార్యకర్తలే నా గుండె ధైర్యం- ఆలూరు**

- వైఎస్సార్సీపీలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట
- సామాజిక సమీకరణలో భాగంగా సమన్వయకర్త ఎంపిక
- ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి

**బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మేజర్ న్యూస్:** వైఎస్సార్సీపీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. శింగనమల నియోజకవర్గ నూతన సమన్వయకర్త వీరాంజనేయులు పరిచయ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతపురంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం జరిగింది. దీనికి పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, పెనుగొండ ఎమ్మెల్యే శంకర నారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

మిగతా 4లో



## బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం..

**పరిటాల శ్రీరామ్**

- బీసీలు అనుకుంటే జిల్లాలో అన్ని స్థానాలు టిడిపివే... కందికుంటవెంకట ప్రసాద్
- ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ గెలుపు ఖాయం
- ముదిగుబ్బ జయహొ బీసీ సదస్సులు టిడిపి నాయకులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అగ్రవర్ణాల దౌర్జన్యాలు, దాడులు, వివక్షతకు గురవుతూ దశాబ్దా లుగా సామాజిక, రాజకీయ, ఆర్థిక, రంగాలలో వివక్షతకు గురవుతున్న బీసీల సమగ్ర అభివృద్ధి, జనా భా ప్రాతిపాదికన అన్ని రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పించింది తెలుగుదేశం పార్టీ అని, రానున్న రోజులలో బీసీల రక్షణ కోసం ఎస్సీ, ఎస్టీ రక్షణ చట్టం తరహాలో ప్రత్యే క బీసీ చట్టాన్ని తీసుకొస్తామని సోమ వారం మండల కేంద్రంలో నిర్వహించిన జయ హొ బీసీ సదస్సులో ధర్మవరం నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మొదటగా

మిగతా 4లో



## 25 న బాషా వలి షా దర్గా ... ఉరుసు వేడుకలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** హిందూ-ముస్లింల సమైక్యతకు చిహ్నం గా అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామ శివారులో (రాచానపల్లి దర్గా) వెలసివున్న హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసిం ఖాద్రీ అల్ మారూఫ్ హజరత్ సయ్యద్ బాషా వలి షా చిస్తీఉల్ ఖాద్రీ స్వామివారి దర్గా సకల జనావళికి సహృదయంతో స్వాగతం పలుకుతూ వెల్లి విరిసింది. సర్వ మతాలకు ఆదర్శంగా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది ఈ దర్గా. సుమారు700 వందల సంవత్సరాల పై గా చరిత్ర కలిగిన ఈ మహనీయుని దర్గా మరుగున పడి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని సమయంలో నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన హజరత్ సయ్యద్ అహ్మద్ బాదుషా ఖాద్రీ స్వామి ఆధ్వర్యంలో కొడిమి బాషా వలి దర్గా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం వీరి తనయులు సద్గురు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి వారి నేతృత్వంలో ఈ దర్గా ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతున్నది.

మిగతా 03

## ఆర్.ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పై బదిలీ వేటు...

### శాఖాపరమైన చర్యలకు ఎస్పీ ఆదేశాలు జారీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఏ.ఆర్ విభాగంలో పని చేస్తున్న ఆర్.ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ పై బదిలీ వేటు పడింది. చిత్తూరు జిల్లాకు ఇతనిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనపై స్థానిక 4 వ పట్టణ పోలీసు స్టేషన్లో ఓ యువతి ఫిర్యాదు దృష్ట్యా నమోదైన కేసు నేపథ్యంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ దీనిని తీవ్రంగా పరిగణించారు. తొలిగా... బదిలీ వేటు వేశారు. అంతేకాకుండా శాఖాపరమైన చర్యలకు ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. చట్టం అందరికీ సమానమే... తప్పు చేస్తే ఎవర్నీ ఉపేంక్షించమని స్పష్టం చేశారు.



## అయోధ్య రాముని విగ్రహం ఊరేగింపు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :** అయోధ్య రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం రాయదుర్గం పట్టణంలో వినాయక సర్కిల్ లో సర్కిల్ వినాయక అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆ శ్రీరాముని విగ్రహాన్ని పల్లకి లో ఊరేగింపుగా కోట లో ఉన్నటువంటి నగరేశ్వర స్వామి దేవాలయం నుంచి వినాయక సర్కిల్ వరకు ఊరేగింపుగా అంగ రంగ వైభవంగా అసోసియేషన్ సభ్యులు పట్టణ ప్రముఖులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 500 సంవత్సరాల రామభక్తుల కళ ఈరోజుతో సహకారం కావటంతో భక్తుల ఆనందాలకు హద్దు లేకుండా పోవడం ఎంతో ఆనందం ఇస్తుందని భక్తుల తెలియజేశారు... ఈ కార్యక్రమంలో వినాయక సర్కిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బీసా శ్రీనివాసులు కళ్యాణ్ చక్రవర్తి, కొండాపురం శ్రీనివాసులు, సభ్యులు నర్రా మధుసూదన్, కెరె వినాయక, హంపారెడ్డి, కెరె నాగరాజు, జగన్, ఎద్దుల పవన్, బండి కపిల్ , హర్ష, పోలికి రాజేష్, బాబు ప్రసాద్, గొల్ల రఘు, గురుమాల్ రాజు, బేకరీ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె తాత్కాలికంగా వాయిదా



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 42 రోజుల నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమ్మెను రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందమ్మ మేరీలు తెలిపారు. సోమవారం రాయదుర్గం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్దకు వచ్చి నేటి నుంచి విధులకు హాజరవుతున్నట్లు తెలియపరుస్తూ సిడిపిఓ గారికి జాయినింగ్ రిపోర్టులను అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకే ఈ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా విధులకు హాజరైన తర్వాత రాష్ట్ర కమిటీ భవిష్యత్ కార్యాచరణలను రూపొందించి నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తే తిరిగి యధావిధిగా మా పోరాటాల నిర్వహిస్తామని తెలిపారు.

# బెళుగుప్పలో కనుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

### శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహమూర్తులను ఊరేగింపు

**బెళుగుప్ప, మేజర్ న్యూస్ :** అయోధ్యనగరం లోని శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని మండల కేంద్రమైన బెళుగుప్ప, తగ్గుపర్తి, బూదుగుమ్మ, రమనేపల్లి గ్రామాల్లోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయాలలో సోమవారం శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. వేకువజామున స్వామి వారి మూలవిరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి బెలుగుప్ప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవంలో శ్రీ రాముని తరపున కవిత, రామాంజనేయులు పాల్గొనగా, సీతాదేవి తరపున చంద్రకళ, హేమంత్ కుమార్ పాల్గొని పురోహితుడు చిరంజీవి చేతులమీదుగా కమనీయంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవ విగ్రహమూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ట్రాక్టర్ లో ఉంచి భక్తుల నడుమ భజన గీతాలతో భజన చేసుకుంటూ జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ బెలుగుప్ప పురవీధులు గుండా ఊరేగింపు నిర్వహించారు. వచ్చిన భక్తులతో ఆలయాలు ప్రాణాంగం కిటికీటలాడింది



## ఉదాత్త ఆశయం మాది...

### ఉత్తుత్తి ప్రేమ జగన్ రెడ్డిది : కాలవ శ్రీనివాసులు

**డి హీరేహల్, మేజర్ న్యూస్ :** వెనుబడిన తరగతులకు చెందిన బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఆశయంతో ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలను ప్రారంభించామని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ చాలెంజిలో భాగంగా డీ. హీరెహల్ మండల కేంద్రంలో టిడిపి హయాంలో మంజూరు చేసిన బాలికల ఆశ్రమ పాఠశాల దుస్థితిపై సోమవారం 41వ సేల్ఫీ వీడియోను విడుదల చేశారు. మారుమూల ప్రాంతాలైన గుమ్మఘట్ట, డీ.హిరెహల్ మండలాల్లో బాలికల మెరుగైన విద్యార్జన కోసం తాము ఆశ్రమ పాఠశాలను ప్రారంభించామని తెలిపారు. వెనుకబడిన సంక్షేమ శాఖ మంత్రి శంకర నారాయణ ఉన్నప్పుడు హీరెహల్ బాలికల పాఠశాలను పెనుకొండకు తరలించాలని ఉత్తర్వులు కూడా తీసుకురావడాన్ని తాను గతంలో వ్యతిరేకించానన్నారు. జిల్లా కలెక్టరు, ప్రిన్సిపల్ సెక్రటరీలకు లేఖలు రాసి ఉత్తర్వులను రద్దు చేయించుకున్నామన్నారు. బీసీ వర్గాల్లో నిరుపేద బాలికలకు మంచి విద్యను అందించేందుకు చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లో ప్రత్యేక



శ్రద్ధ చూపిందన్నారు. అందువల్లే తాను రాయదుర్గం నియోజకవర్గానికి రెండు బాలికల ఆశ్రమ పాఠశాలలను తీసుకు రాగలిగానన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ ఆశ్రమ పాఠశాలకు స్థలాన్ని సేకరించి, సొంత భవనాన్ని నిర్మించాలన్న ధ్యాస లేకపోవడం దురదృష్టకరమన్నారు. సుదూరు ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడం కోసం వస్తున్న బాలికలకు మంచి వసతులను కల్పించలేని దయనీయ స్థితిలో జగన్ సర్కారు ఉందన్నారు. ఫలితంగా అరకొర వసతుల మధ్య బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచాక మెరుగైన వసతులతో బాలికల ఆశ్రమ పాఠశాలను నిర్మిస్తానని కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

## బాలరాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ప్రత్యేక ప్రసారం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం నందు అయోధ్యలో శ్రీ ప్రధాని నరేంద్ర మోడీ గారి బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా దాదాపు 1500 మంది రామ భక్తులతో కలిసి జైశ్రీరామ్ నినాదాలతో వీక్షించడం జరిగింది. ఈ అద్భుతమైన దృశ్యాన్ని కన్నుల పండుగగా జరిగిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కళ్యాణ్ దుర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్ సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు పాణ్యం రంగనాథ్ శర్మ, అర్జున్, హనుమంతు, అనిల్ కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జివి రమణ, కోశాధికారి జెవి కార్తీక్, పట్టణ అధ్యక్షులు మేడ నాగభూషణం, ఆర్ఎస్ఎస్ శ్రీహరి, మాజీ మున్సిపల్ చైర్మన్ వై పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం పురస్కరించుకొని శ్రీ సీతారాముల ఊరేగింపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం పురస్కరించుకొని పట్టణంలో అయోధ్య శ్రీ బాల రామ దేవాలయ ప్రతిష్ట ప్రతిష్టాపం సందర్భంగా బళ్ళారి రోడ్డు నుండి జూనియర్ కళాశాల మైదానం వరకు శ్రీ సీతారాముల వారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మరియు ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోరాళ్ళు శిల్ప, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి గౌని ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాలేజ్ మైదానం నందు రాముల వారి ఉపన్యాసాలు, పాటలు, అయోధ్య రామాలయం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రాజేష్, గౌని ప్రతాప్, పోరాళ్లు శివ విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు, తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో గుంతకల్లు శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట రోజున గుంతకల్లు పట్టణం కోదండ రామస్వామి దేవాలయం నందు హెూమం కార్యక్రమం దేవాలయ అధ్యక్షులు శరణబాసిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వైవిఆర్ తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కమిటీ సభ్యులు మల్లికార్జున శాస్త్రి, డాక్టర్ కీర్తి కిరణ్ రెడ్డి, కౌన్సిలర్ మార్కెట్ వెంకటేష్, సచివాలయ మండల కన్వీనర్ గోవింద నాయక్, రవి రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, విరుపాక్షి రెడ్డి, తిక్క స్వామి తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. వచ్చిన భక్తాదులకు స్వామివారి ప్రసాదం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.



## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతం చేయండి

మొదటి పేజీ తరువాయి

స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువులోపు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, డిఆర్డీఏ, పిడి నరసయ్య, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి పాల్గొన్నారు.

## కుందుర్పి మండలంలో మారుమోగిన శ్రీరామజపం కన్నుల పండుగగా వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల వ్యాప్తంగా రామనామస్మరులతో అన్ని గ్రామాలు వందలాదిమంది భక్తులతో సోమవారం నాడు కిటకిటలాడాయి. ఎన్నో సంవత్సరాలుగా కలలు కంటున్నా భారతీయ హిందువుల కల నెరవేరడంతో సోమవారం అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ఠ మహెూన్నత కార్యక్రమం జరిగిన విషయం తెలిసిందే. సందర్భంగా మండల వ్యాపింగా అన్నీ గ్రామాల్లో ఘనంగా పండుగ వాతావరణం నెలకొంది. అన్ని గ్రామాల్లో ప్రజలు ఇండ్లు, వాకిళ్లు శుభ్రం చేసుకుని ఇంటి ముంగిళ్ళ రంగురంగుల ముగ్గులు వేసి పచ్చని తోరణాలతో అలంకరించారు. ఆలయాలలో శ్రీరాముడు చిత్రపటాలకు ప్రత్యేకపూజలు చేస్తూ గ్రామాల పురవీధుల గుండా చిత్రపటాన్ని ఉరేగిస్తూ జైశ్రీరామ్ అనే నినాదాలతో వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. అనేక గ్రామాలలో రాత్రింబవళ్లు శ్రీరామనామాలతో మారుమోగినాయి. భంభం బాబా సేవాసమితి ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి పండు, ఫలహారాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలతో పాటు గ్రామ ప్రధాన వీధులను పచ్చతోరణలతో నింపేశారు.

### నూతన డిఆర్ఎం వినీత్ సింగ్‌ను కలిసిన ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** నూతనంగా వచ్చినటువంటి రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్‌కు ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి కలిసి స్వాగతం పలికారు. అదేవిధంగా ఇక్కడ పనిచేస్తున్నటువంటి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ కు వీడ్కోలు పలికిన అనంతరం శాలువా కప్పి పూలు బొకే అందించారు. గుంతకల్లు పట్టణానికి సంబంధించిన ధర్మవరం గేటు విస్తీర్ణ మరియు అండర్ బ్రిడ్జ్, కసాపురం రోడ్డు అండర్ బ్రిడ్జ్ విస్తీర్ణ మంజూరు తమ వంతు కృషి చేసినటువంటి డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడీల పై రాష్ట్ర ప్రభుత్వం వైఖరి దుర్మార్గమైన చర్య



శింగనమల మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అంగన్వాడీలను, హెల్పర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ఇవ్వడం దుర్మార్గమైన చర్యని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నలభై 42 రోజుల నుంచి అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు న్యాయబద్ధమైన కోరికల కోసం వారు సమ్మె చేస్తుంటే వారికి సరైన హామీ ఇవ్వకపోగా వారిని బెదిరించే ధోరణిలో అంగన్వాడీలను అంగన్వాడీ హెల్పర్లను తొలగిస్తున్నట్లు ఆదేశాలు ఇవ్వడం దుర్మార్గమైన చర్యని ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో కూడా అంగన్వాడీ వర్కర్లకు అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటామని ఇలాంటి బెదిరింపులు రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలు మరియు హెల్పర్ల న్యాయబద్ధమైన కోరికలు తీరుస్తామని అలాగే అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ హామీలు తీరుస్తామని హామీ ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతుందని ఇకనైనా ఇలాంటి బెదిరించే చర్యలు మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## నియోజవర్గంలో జరిగే 'ఆడదాం ఆంధ్ర' పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు కిట్లు పంపిణీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయిలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు అధికారులు, నాయకులు సోమవారం కిట్లను పంపిణీ చేయడం జరిగింది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడదాం ఆంధ్ర కార్యక్రమం మండల స్థాయి లో నిర్వహించిన ఐదుక్రీడలలో పాల్గొని గెలు పొందిన క్రీడాకారులకు నియోజవర్గంలో ఈ నెల 24వ తేదీ నుంచి 29 వరకు జరిగే పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఏపీడి రమేష్ నాయక్, ఎంపీడీవో రామచంద్ర మండల కన్వీనర్ మచ్చన్న, అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఎంఈఓ హరికృష్ణ, పీడి రాజశేఖర్ వీరు చేతులమీదుగా క్రీడా సామాగ్రి కిట్లను క్రీడాకారులకు అందించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ నియోజవర్గంలో పోటీలలో పాల్గొనీ గెలుపొంది జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని, అలాగే మండలానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్, రాజగోపాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అన్నదానం



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం కొండాపురం గ్రామంలో వైయస్సార్సీపి నాయకుడు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం 500 సంవత్సరాల నుండి భారతీయుల కళ నెరవేరిన సందర్భంగా సోమవారం అయోధ్యలో శ్రీరాముడు శ్రీరాముడు ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం సందర్భంగా కొండాపురం గ్రామంలో సీతారాముల దేవాలయంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఎందుకంటే ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో గతంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు శ్రీరాముని జపం చేస్తూ ఉన్నందున ఈ అయోధ్యలో దిగ్విజయంగా ప్రతిష్ట చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటరెడ్డి, రంగారెడ్డి, పి భాస్కర్ రెడ్డి, దేవాలయ పూజారి శివయ్య, కులాయప్ప, వడ్డే ఆది, ఉమాపతి, రామంజి, శ్రీరాములు, రంగనాయకులు, సత్య, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపల్లి గ్రామం నందు రాముడి చిత్రపటాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపు

శెట్టూరు, మేజర్ న్యూస్ : ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో రామజన్మ స్థానంలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా శెట్టూరు మండలంలోని చెర్లోపల్లి గ్రామం నందు ప్రధాన రహదారుల



వెంబడి ఉరుముల ధ్వనుల మధ్య రాముడి చిత్ర పటాన్ని భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. నిన్నటిరోజు సాయంత్రం నుండి ఈ రోజు సాయంత్రం వరకు ఆ గ్రామస్తుల సహకారంతో రాముడి కీర్తనలతో, భజన పాటలతో ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుండి బియ్యం, నూనె, టెంకాయలను దేవాలయమైన ఆంజినేయస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలను జరుపుకున్నారు. ఆ గ్రామస్తుల వారి సహకారంతో అన్నదానం, తీర్థ ప్రసాదాల వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, గ్రామ పెద్దలు ప్రభాకర్ రాజశేఖర్, కె గంగాధర్, లింగయ్య, వాలంటీర్ బాబు, చంద్రశేఖర్ రెడ్డి, శివ స్వాములు హనుమంత రాయుడు, చెన్నారెడ్డి, డీలర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఓటర్లు 19,94,544

మొదటి పేజీ తరువాయి

మహిళా ఓటర్లు 10,06,123 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది ఉన్నారన్నారు. డిసెంబర్ 9వ తేదీ తర్వాత ఇప్పటికే ఫామ్-6,7,8 కలుపుకుని 15 వేలు ఈఆర్ఓ నెట్ లో పెండింగ్ ఉన్నాయని, వచ్చిన వాటిని వచ్చినట్టుగా పరిశీలన చేసి కంటిన్యూ షన్ అప్డేషన్ ప్రక్రియలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. పిడబ్ల్యూడి, 80 ఏళ్ళు నిండిన వారికి హెూం ఓటింగ్ హక్కు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో స్పెషల్ డ్రైవ్ పెట్టి పిడబ్ల్యూడి ఓటర్లు 27,817 మందికి మార్కింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఫామ్-6 కి సంబంధించి 1,35,684 క్లెయిమ్స్ ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా ఆన్లైన్లో, ఇంటింటికి వెళ్లినప్పుడు వచ్చిన దరఖాస్తులు, మొదటిసారి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ ప్రకారం పరిశీలన చేసి పరిష్కరించడం జరిగిందని, ఇందులో 1,18,633 క్లెయిమ్స్ యాక్సెప్ట్ చేయడం జరిగిందని, రకరకాల కారణాల ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకున్న, 18 సంవత్సరాలు నిండకుండానే దరఖాస్తు చేసుకున్న 17,048 క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామన్నారు. ఫామ్-7 కి సంబంధించి 1,17,826 దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, 86,777 క్లెయిమ్స్ యాక్సెప్ట్ చేయడం జరిగిందని, 30,975 క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామన్నారు. మేజర్ క్లెయిమ్స్ అబ్జెక్టర్, అబ్జెక్టివ్ ఒకే పేరు మీద 13 వేల వరకు వచ్చిన క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామని తెలిపారు. కాన్సెన్సీ మాడిఫికేషన్ కింద తెలియక ఫామ్-8 చేసుకోవాల్సిఉండగా ఫామ్-7 దరఖాస్తు చేసుకున్న 4 వేల క్లైమ్లు రిజెక్ట్ చేసామని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బల్క్ క్లెయిమ్స్ లను మనము యాక్సెప్ట్ చేయడం లేదన్నారు. కొన్ని సందర్భాల్లో బల్క్ అప్లికేషన్లు రావడం జరిగిందని, వాటిని విచారణ చేయగా ఫాల్స్ అని తేలాక తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నామని, ఇప్పటివరకు 4 ఎఫ్ఐఆర్ లు బుక్ చేయడం జరిగిందని, ఈరోజు మరో రెండు ఎఫ్ఐఆర్ లు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. బల్క్ క్లైములు ఫైల్ చేయడానికి వీలు లేదన్నారు. అర్హత కలిగిన ఓటరుకి ఓటు హక్కు కల్పించాలన్నారు. డెత్ కేసులకు సంబంధించి డెత్ సర్టిఫికెట్ తీసుకుని తొలగించడం జరుగుతోందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు ఫాలో అయిన తర్వాత శాశ్వతంగా మైగ్రేటెడ్ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఫామ్-8 కి సంబంధించి 1,27,750 దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, 1,20,858 క్లెయిమ్స్ యాక్సెప్ట్ చేయడం జరిగిందని, 6,889 క్లెయిమ్స్ రిజెక్ట్ చేశామన్నారు. ఫామ్-8 కి సంబంధించి ఎలాంటి సమస్యలు లేవన్నారు.ఎలక్షన్ కమీషన్ నుంచి హెల్ది ఎలక్టోరల్ రోల్ తయారు చేయాలని ఆదేశాలు వచ్చాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, అర్హత లేక, చనిపోయిన, డూప్లికేట్ ఓటర్లను తొలగించామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఫిర్యాదులకు సంబంధించి కోనేరు సురేష్, రాప్తాడు నియోజకవర్గంకి సంబంధించి పరిటాల సునీత, ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి విశ్వేశ్వర రెడ్డి, రఘురామరాజు కలిపి దాదాపు 70,286 ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఇంటింటికి వెళ్లి పరిశీలన చేసిన అనంతరం పరిష్కరించడం జరిగిందన్నారు. ఫిర్యాదులకు సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నామనేది రిపోర్టులు సబ్మిట్ చేయడం జరిగిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా తెలియజేశామని, ఎన్నికల కమిషన్ కార్యాలయానికి కూడా నివేదిక అందించామని, ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్ లేవన్నారు. బల్క్ దరఖాస్తులకు సంబంధించి అచ్చెనాయుడు నుంచి మేజర్ గా ఒక ఫిర్యాదు వచ్చిందని, దానికి సంబంధించి విచారణ చేయడం జరిగిందని, నిజాయితీగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవడం జరిగిందని, ఫాల్స్ బల్క్ ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. కంటిన్యూ అప్డేషన్ కింద ఫామ్-6, 7, 8లకు సంబంధించి ఇంకా 15,905 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వాటిని విచారణ చేయడం జరుగుతుందని, సకాలంలో వాటిని కూడా పరిష్కరిస్తామన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రచరణ అనంత రం ఈఆర్ఓ నెట్ అన్ ఫ్రిజ్ అవుతుందని, వచ్చిన దరఖాస్తులను విచారణ చేసి పరిష్కరిస్తామని తెలిపారు.

### 25 న బాషా వలి షా దర్గా ...

# ఉరుసు వేడుకలు

మొదటి పేజీ తరువాయి

రాయలసీమ నుండే కాకుండా కర్ణాటక ,తమిళనాడు, మహారాష్ట్ర నుండి భక్తాదులు ఈ దర్గాను సందర్శించి తమ తమ మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. ప్రతి ఏటా హిందూ, ముస్లిం సోదరులు దర్గా గంధం ఉరుసు ఉత్సవాలు సమైక్యంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. దర్గా సమాధిపై ఉన్న వేప చెట్టు ఆకు సర్వరోగ నివారిణిగా భక్తుల్లో విశ్వాసాన్ని నెలకొని ఉన్నది. పూర్వపు రోజుల్లో బాషా వలి షా దైవ స్వరూపుని బోధనలు , మహిమలు ప్రజలకు విశేషంగా ఆకట్టుకుంటున్నందున బాషా వలి మహనీయుడు కరుణిస్తే అన్ని కష్టాలు తీరుతాయనే నమ్మకం ప్రజల్లో కలిగి కులమతా లకు అతీతంగా భక్తాదులు బాషా వలి స్వామిని నేటికీ భక్తి భావంతో కొలుస్తున్నారు. ఇటీవల కాలంలో రాప్తాడు నియోజకవర్గం పరిధిలో ఎన్నో ఏళ్ల ఘన చరిత్ర ఉన్న ఈ దర్గాను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు గోరంట్ల మాధవ్, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, సందర్శించి దర్గా ప్రాంతంలోని పలు సమస్యలను తెలుసుకొని ఇక్కడికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం వసతులు కల్పించడానికి మరియు దర్గా అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు.

ఈ నెల 25న గురువారం సాయంత్రం 5 గంటల నుండి గంధము-ఉరుసు ఉత్సవవేడుకలు బనగానపల్లెకు చెందిన సద్గురు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో ప్రజల సహకారాలతో ఘనంగా భక్తి శ్రద్ధలతో గంధం- ఉరుసు మహెూత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు హసనత్ దర్గా కమిటీ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. ప్రతి ఏటా రాచానపల్లి దర్గా గా పేరుగాంచిన హజరత్ సయ్యద్ బాషా వలి దర్గా వద్ద గురు వారం జరిగే ఈ గంధం ఉరుసు ఉత్సవాల్లో పలు ఆధ్యాత్మిక సందేశాలు ,ఫకీర్ల జల్సాలు, మానవతా దృక్పథంతో కుల మతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ప్రపంచశాంతి, మత సామరస్యాల కొరకు దర్గాలో ప్రత్యేక దువా ప్రార్ధన లు, గంధం ఉరుసు సందర్భముగా దర్గా వద్ద అన్నదానం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎప్పటివలె జరుగును. ఈ దైవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## తాండ్ర విక్రమ్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం తాండ్ర విక్రమ్‌ను శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం రాష్ట్ర తొగట వీర క్షత్రియ యోజన కార్యదర్శి విక్రమ్ మాట్లాడుతూ తొగట వీర క్షత్రియుల సమస్యలపై పోరాడుతానని విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మణ్, వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మధు రాజు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు, నీలకంఠ, దివాకర్ రెడ్డి, చాకలి వెంకటేష్, పాంశెట్టి గోపి తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో అన్నదాన కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద సోమవారం రామభక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రామ మందిరం ప్రారంభం సందర్భంగా ఆర్య వైశ్యుల భక్తులు కలిసి భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆడదాం ఆంధ్ర క్రీడాకారులకు కిట్ల బహుమతులు ప్రధానం

యాడికి, మేజర్ న్యూస్ : గత పది రోజులు క్రితం ఆడదాం ఆంధ్ర క్రీడలను అధికారులు నిర్వహించారు. అందుకు గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం కిట్స్ బహుమతులను పంపిణీ చేశారు. స్థానిక ఎంపీడీవో మీటింగ్ హాల్లో ఎంఈఓ కేశప్ప ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఇందుకు వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం క్రీడాకారులకు కిట్స్ అందజేశారు. ఇందులో యాడికి మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ కబడ్డీ మరియు సెటిల్ క్రీడల గెలుపొందిన వారికి బహుమతులు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఈటి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో

# అనంత మెడికోల ప్రతిభ



అభినందించిన మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈనెల 14 నుంచి 20 వరకు భారత ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ డైరెక్టరేట్ హైదరాబాదు ఎన్ఎస్ఎస్ శాఖ మల్లారెడ్డి యూనివర్సిటీ హైదరాబాదులో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల మెడికోలు ఎ.జి.పరిణీత సాయి,ఎం సాయి సుష్మ శ్రీ,వి. విద్యా సాగర్, కె నాగ యశ్వంత్ లు సెలెక్ట్ అయి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ అక్కడ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో 2కె22 బ్యాచ్ మెడికో పరిణీత సాయి వరుసగా మూడు రోజులపాటు ముఖ్య అతిథుల ముందు ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శన కి ఎన్ ఎస్ ఎస్ అతిథుల నుంచి మంచి ప్రశంసలు లభించాయని, ఇతర విద్యార్థులు కూడా అక్కడ జరిగిన యువ సమ్మేళనాలలో పాల్గొని ప్రతిభ చూపారన్నారు. వైద్య విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల లో సామాజిక బాధ్యతతో పాల్గొనడం అభినందనీయమన్నారు. వైద్య విద్యార్థులు ను ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమాల వైపు నడిపిస్తూ అనేక జాతీయ కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు ను ప్రిన్సిపాల్ అభినందించారు.

# రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైయస్ జగన్ వైపే

## సీఎం సభకు పెద్ద ఎత్తున తరలిరండి

### - ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా పారదర్శకమైన సంక్షేమ పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ గొప్ప మానవతావాది అని, అందుకే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ వైపే ఉన్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నాలుగో విడత ఆసరా బహిరంగ సభకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ వస్తున్న సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాలుగేళ్ల తొమ్మిది నెలల పరిపాలనలో ఎన్నో విప్లవాత్మకమైన, సామాజిక సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలకు జనరంజక మైన పారదర్శక పాలన అందించినట్లు కితాబిచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావు లేకుండా, పెత్తందార్ల జోక్యం లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ప్రభుత్వ సాయాన్ని జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కే దక్కుతుందని కొనియాడారు. అన్ని రకాల సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఒక్క ఉరవకొండ నియోజకవర్గానికి మాత్రమే రూ. 3వేల కోట్ల నిధులు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. మహిళల సాధికారతే లక్ష్యంగా పరిపాలన సాగించిన వైయస్ జగన్ మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతల ముంగిటకే వ్యవసాయ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష నేత హెూదాలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన వైయస్ జగన్ పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలకు నాలుగో విడత ఆసరా నిధులు జమ చేసేందుకు ఉరవకొండలో నేటి బహిరంగ సభకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆసరా బహిరంగ సభకు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, జిల్లాలోని స్థానిక ప్రజా ప్రతినిధులు వైకాపా కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, ఉపసర్పంచ్ వన్నప్ప, మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, ఆమిద్యాల పిఏసిఎస్ చైర్మన్ తేజునాథ్, మండల పార్టీ అధ్యక్షులు బి. సుంకన్న పాల్గొన్నారు.



# బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం..

మొదటి పేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించగా, కేంద్రానికి చేరుకున్న పరిటాల శ్రీరామ్ కి బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు గజమా లవేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం షాదీ మహల్ వద్ద ఏర్పాటుచేసిన జయహెూ బీసీ సదస్సుకు టిడిపి నేతలు పరిటాల శ్రీరామ్ కందికుంట వెంకటప్రసాద్ తిప్పేస్వామి ఇతర నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్, కందికుంట వెంకట ప్రసాద్లు మాట్లా డుతూ ప్రస్తుత వైకాపాలనలో బీసీలపై నిత్యం దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, ప్రశ్నించిన వారిని అంతమొందిస్తున్నారని వారన్నారు. గతంలో ఉన్న పెత్తందారుల పాలన నేడు కొనసాగిస్తున్నారని, గ్రామాలలో సమస్యలు సృష్టి స్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారన్నారు. బీసీలకు రాజ్యాధికారంలో వారి జనాభా నిష్పత్తి మేరకు ప్రాధాన్యత కల్పించడానికి బీసీ వర్గాలకు 34 శాతం రిజర్వేషన్ సౌకర్యం తెలుగుదేశం పార్టీ కల్పించగా, జగన్ ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్లను తగ్గిం చిందని ,తద్వారా స్థానిక సంస్థలలో బీసీలు వేలాది రాజ కీయ పదవులు కోల్పో వడం జరిగిందన్నారు. కంటి తుడుపు చర్యగా వివిధ వర్గాలకు చెంది న వారిని మభ్య పెట్టడానికి 50 పైగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన వాటికి ఎటు వంటి విధులు నిధులు అంది ఒక సమయం గడిపేసారన్నారు. గతంలో కొన్ని కులాలకు కుటుం బాలకే పరిమితమైన రాజకీయ అధికారాన్ని బడుగులకు అందించి వారిలో రాజకీయ చైతన్యం కల్పించిన నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ బాటలోని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఇటువంటి గుర్తింపు లేక దుర్భర జీవితాలు కొనసాగి స్తున్న బీసీ వర్గాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాతే రాజకీయ ప్రాధాన్యత, సామాజిక రాజకీయ రంగాలలో ప్రాధాన్యత లభించిందన్నారు. బీసీలు అధికంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎందరో బీసీలకు తెలు గుదేశం పార్టీ రాజకీయ ప్రాధాన్యత అందిం చిందన్నారు. వైకాపాలనలో ప్రశ్నిం చిన, టిడిపి జెండా చేత పట్టిన ఇబ్బం దులు సృష్టిస్తున్నారని, అక్రమాలు దాడులు దౌర్జన్యాలు కు పాల్ప డుతున్నారన్నారు. కార్పొరేట్ స్థాయిలో వీటిని అమలు చేస్తు న్నారని, వైకాపా పాలనలో వారు చేసిన అరాచకాలు దౌర్జ న్యాలు లెక్కను రాష్ట్రస్థాయిలో లోకేష్ నియోజకవర్గం సరిచే స్తారన్నారు. తమకు జరుగుతున్న అన్యా లను గుర్తించే బీసీలం దరూ వాక్యంగా టిడిపిని గెలిపించా లన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ తమ యుగోలు మరచి విజయానికి కృషి చేయాలని, అనంతరం మండల పరిధిలోని కొట్టాలకు చెందిన మురళి ఆధ్వర్యంలో సుమారు 30 కుటుం బాలు శ్రీరామ్ ఆధ్వ ర్యంలో టిడిపి పార్టీలో చేరారు. హిందూపురం పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వ హించగా అంబికా లక్ష్మీ నారాయణ, గుండు మల తిప్పే స్వామి, పాండురంగప్ప, గోవిం దప్ప, ఉష, కమతం కాటమయ్య వివిధ బీసీ సంఘాల నాయ కులు, మండల కన్వీ నర్ ప్రభాకర్, రమేష్ బాబు, క్లస్టర్ అధ్యక్షులు మనోహర్, తుమ్మల నాయుడు, తుమ్మల సూరి పాల్గొన్నారు.

# జగన(అ)న్నే నా ధైర్యం...

మొదటి పేజీ తరువాయి



ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సమీకరణలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలకు అనుగుణంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సహకారంతో యం. వీరాంజినేయులను నియోజకవర్గ సమన్వయకర్తగా నియామకం జరిగిందన్నారు.జగనన్న పెట్టిన అభ్యర్థి కోసం తాను, తన భార్య ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఇద్దరం ఎన్నికల ప్రచారం చేస్తామన్నారు. పార్టీ శ్రేణులందరి పైన జగనన్న పెట్టుకున్న నమ్మకాన్ని కలిసికట్టుగా నిలబెట్టుకుందామని పిలుపునిచ్చారు. జగనన్నను ఒంటరిగా ఎదుర్కోలేక టీడీపీ, జనసేన, అనేక ఇతర పార్టీలు గుంపుగా వస్తున్నాయన్నారు. వాటన్నిటిని తిప్పి కొట్టి మరోసారి జగనన్నని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. శింగనమల సెంటిమెంట్ ని మరోసారి రుజువు చేసి యం. వీరాంజనేయులును ఎమ్మెల్యేగా గెలిపించుకొని జగనన్నని ముఖ్యమంత్రి చేసుకుందామని కోరారు.

### సమిష్టి కృషితో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం : శింగనమల నియోజకవర్గ ఇంచార్జ్ యం. వీరాంజినేయులు

తన లాంటి ఒక సామాన్యుడిని ఇలాంటి వేదిక మీదకు ఎక్కే అవకాశం కల్పించిన దళిత బహుజన అణగారిన వర్గాల దైవం డా. బిఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని వీరాంజనేయులు అన్నారు. దేశ చరిత్రలోనే అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి నా ఎస్సీ, నా ఎస్టి, నా బీసీ, నా మైనారిటీ, అంటూ అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుంటున్న అభినవ అంబేద్కర్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రశంసించారు.ఒక పేద కుటుంబం నుంచి వచ్చిన తన మీద నమ్మకంతో ఈ అవకాశంకల్పించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ఆలూరు సాంబశివారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిఊపి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఒక సామాజిక విప్లవం తీసుకురావడానికి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని అనంతపురం పార్లమెంటు సమన్వయకర్త, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ అన్నారు. మరోసారి జగనన్న ముఖ్యమం త్రిని చేసుకోడానికి మనమందరం కృషి చేయాలన్నారు.శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే జొన్నగడ్డ పద్మావతి ఎంతో కృషి చేశారని వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ప్రశంసించారు. సామాజిక సమీకరణలో భాగంగా జగనన్న తీసుకున్న నిర్ణయానికి ఎమ్మెల్యే జొన్నగడ్డ పద్మావతి కట్టుబడటం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, చైర్మన్లు, మండల నాయకులు, కన్వీనర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన రామాలయాలు

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలంలో పలు దేవాల యాలు భక్తులతో సోమవారం అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని భక్తులు స్వచ్ఛందంగా కాసాయి జెండాలు మోసుకుంటూ రాముల వారి చిత్రపటం ఊరేగిస్తూ భక్తి పాటలు ఆలపిస్తూ జయ జయ రామా జానకి రామా అంటూ పాటలు ఆలకించారు. అనంతరం వివిధ రామాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి అభిషేక కార్యక్రమాలు చేశారు. ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ఓడమాలలు వేసి భక్తీ చాటుకున్నారు. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకార్చనలు వంటి పూజ కార్యక్రమంలో నిర్వహించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. యాడికిలో పలు దేవాలయాల్లో భక్తి పాటలు పాడుతూ భజన కార్యక్రమాలు నిర్వహించారు. యాడికి లో పండగ వాతావరణం నెలకొంది.



# అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నెట్టికంటుని దేవస్థానంలో ప్రత్యేక పూజలు

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : అయోధ్యలో శ్రీ రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఉదయం 9.30కు దేవస్థాన ముఖ మండపం నందు శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల ఉత్సవమూర్తులకు తిరుమంజనం స్వపనం (అభిషేకం), అలంకరణ, శ్రీ రామ పట్టాభిషేకం, పారాయణ ప్రవచనలు, ఆరాధన, నివేదన, హారతులు, వేద గోష్టి, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## రాముల వారి చిత్రపటానికి మాజీ మంత్రి పరిటాల సునీత పూజలు



రామగిరి మేజర్ న్యూస్: అయోధ్యలో బాల రాముని విగ్రహం ప్రతిష్ట సందర్భంగా సోమవారం మాజీ మంత్రి పరిటాల సునీత రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో రాములవారి చిత్రపటానికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రామ భజనలతో సంకీర్తనలతో మారు మోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## సీతారామాలయంలో ప్రత్యేక పూజలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : దేశ వ్యాప్తంగా అయోధ్యలో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట పండగను పురస్కరించుకొని సోమవారం నల్లమాడలోని శ్రీ సీతారామాలయంలో రెండు రోజుల నుంచి అత్యంత వైభవ పేతంగా సీతారాముల ఉత్సవమూర్తులను అలంకరించి పండుగ వాతావరణం నిర్వహించారు. ప్రతి ఇంటి లోనూ సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అదే మాదిరిగా ప్రతి గడపలోను లోగిలిలోను రంగ వల్లిలు వేసి మామిడి తోరణాలతో అలం కరించి పండుగను ఘనంగా నిర్వహిం చుకున్నారు. శ్రీరాముల దేవాలయంలో ఎల్ఈడీలు ఏర్పాటు చేసి అయోధ్యలో నిర్వహించిన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించారు. అనంతరం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని భక్తులుకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిజెపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## 24న పరిటాల రవి వర్ధంతి...

**– వర్ధంతి ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి పరిటాల సునీత...**



రామగిరి మేజర్ న్యూస్: 24వ తేదీన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి అని పరిటాల సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో వర్ధంతి ఏర్పాట్లను సోమవారం మాజీ మంత్రి పరిటాల సునీత పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, రామ్మూర్తి నాయుడు, బాలాజీ తదితరులు పర్యవేక్షించారు.

## జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన పుట్టపర్తి



పుట్టపర్తి మేజర్ న్యూస్: అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి జై శ్రీరామ్ నినాదాలతో మారు మోగింది. సోమవారం పట్టణంలోని జానకి రామయ్య కళ్యాణ మండపంలో శ్రీరాము డికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విదేశీయులతో పాటు పుట్టపర్తి చెందిన పలువురు భక్తులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి సత్య సాయి జనరల్ ఆసుపత్రి వరకు శ్రీరాముని చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. పార్టీలకతీతంగా హిందువులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సుధామణి

**– సన్మానించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు**

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన సుధామణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు అనంతరం బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగలక్ష్మి రాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో సత్కరించారు అనంతరం ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పంచాయతీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## రామనామ స్మరణతో మారుమోగిన పురవీధులు



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : అయోధ్యలో శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలం కేంద్రం అంతా రామ మయం.. రామనామ స్మరణతో పురవీధులు హెూ రెత్తాయి. రెడ్డివారి పల్లికి సంబంధించిన శ్రీ రామాంజనేయ భజన బృందం, చీమల చెరువు పల్లి శ్రీరామ భజన బృందం, ఎన్ పి కుంట కు సంబంధించి జై శ్రీరామ, లక్ష్మీనర సింహ, మణికంఠ భజన బృందాలతో భజన కార్యక్రమం నిర్వహించారు. అయోధ్యలో నూత నంగా నిర్మించబడిన రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా హనుమాన్ సర్కిల్ నుండి ఎన్ పి కుంట వీధుల నుండి పెద్ద ఎత్తున యువ కులు పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జైశ్రీరామ్ అను నినాదంతో యువకులు కోలాహా లంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామాలయం వద్ద భక్తులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. మూడు గంటల నుండి రామా లయం వద్ద నుండి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేసి, కో కోలాటం, భజన కార్యక్రమాలతో ప్రజలకు కనువిందు చేశారు. భక్తాదులం దరూ విధిగా ప్రతి కార్యక్రమంలో నందు పాలుపంచుకొని స్వామివారి కృపకు పా త్రులయ్యారు. అలాగే ధనియాని చెరువు రాములు గుడి వద్ద భక్తితో భజనలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనం తరం మండల వ్యాప్తం గా ఆయా గ్రామ పంచాయతీలలో వీధులలో రామాల యాల వద్ద పెద్ద ఎత్తున భజన కార్య క్రమాలు నిర్వహిం చారు. గత 500 సంవత్సరాల నుండి అయోధ్యలో రాముని గుడి సమస్యతో నిలిచిపోయి. తిరిగి నూతనంగా నిర్మించిన రామాలయంలో 22వ తారీఖున బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిం చడంతో మండల వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున రాముని కొలుస్తూ కాయ కర్పూ రలతో పూజలు చేస్తూ, కోలన్నలు భజనల కార్యక్రమాలు నిర్వహించీనట్లు ఆయా గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు, పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడికి రూ. 50 వేలు విరాళం



శింగనమల మేజర్ న్యూస్ : మండలంలోని నిదనవాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెద్దమ్మ దేవాలయానికి నిర్మాణానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు సోమవారం రూ. 50,000 విరాళం అందించారు. నిదనవాడ గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి ఎస్వి నారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి జి.అమర్నాథ్ రెడ్డి చెన్నకేశవులు రవీంద్రారెడ్డి నారాయణరెడ్డిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి గంగాధర్, మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, శింగనమల మండల తెలుగు యువత అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, ప్రసాద్ నాయక్,వడ్డే పవన్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నామస్మరణతో మారుమోగిన తనకల్లు



తనకల్లు, మేజర్ న్యూస్ : శతాబ్దాల తరువాత శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాలా రాముడు ప్రతిష్టాపన సందర్భంగా తనకల్లు మండలంలోని ప్రతి గ్రామంలోపండుగ వాతావరణ%శీ% సంతరించుకుంది. స్థానిక బ్యాం కు వీధిలో రామాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామచం ద్రమూర్తి రథం ఊరే గింపు కార్యక్రమం బాణ సంచాలతో, కోలాటాలు డప్పులతో జైశ్రీరామ్ నినాదాలతో పురవీధుల గుండా సాగింది. భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకొని ప్రసాదాలు స్వీకరిం చారు. శ్రీ రామ, లక్ష్మణ వేషధారణలతో ఉన్న చిన్నారులు అందరినీ ఆకట్టుకొని అలరిం చారు. రాములు దేవాలయాల వద్ద ఎంజి రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ శెట్టి రామాంజులుశెట్టి, సురేష్ గుప్తా నాగేంద్ర ప్రసాద్ అనిల్ ఆనంద్, అభిలాష్, గోపాల్, సతీష్, వెంకటేష్, మధుసూదన గుప్తా, భాస్కర్, దేశాయ్ గణేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, పోస్టల్ శ్రీరాములు, వినోద్, సమరసింహారెడ్డి, అమర్ కార్తికేయ, దామోదర ప్రకాష్ హరినాథ్, జగదీష్, వెంకటేష్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొ న్నారు

## రామభక్తిని చాటుకున్న బెంగళూరు వాసులు

**– ఆలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఉన్న పురాతన రామ స్వామి దేవాలయం పునర్ నిర్మాణానికి తమ వంతు భాగంగా బెంగుళూరు వాసులైన కిరణ్ లక్ష్మీకాంత్ ఉమేష్ శ్రీనివాస్ నీలకంఠం శ్రీరాముని మీద తమకున్న భక్తి భావంతో రెండు లక్షల రూపాయలు విరాళం తమ సహచరుడైన కెంపరాజ్ రాజశేఖర్ కు చెక్కును అందజేశారు వారు మాట్లాడుతూ నేడు అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమవంతుగా కృషి నిమిత్తం విరాళాన్ని అందజేశామని తెలియజేశారు . శ్రీరామ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రామాలయం నిర్మాణానికి రెండు లక్షలు రూపాయలు విరాళం ఇచ్చిన ఈ భాగస్వాములు శ్రీరాముని ఆశీస్సులతో వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు అలాగే శ్రీరాముని ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలనుకునే దాతలు విరాళాలు ప్రకటించి శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.

## చిక్కీ తయారీలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలి

**– ఫుడ్ సేఫ్టీ అడ్వైజర్ గుజ్జుల లక్ష్మణ్ కుమార్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే చిక్కి తయారీ కేంద్రాన్ని సోమవారం ఆహార భద్రత సలహా మండలి సభ్యులు గుజ్జుల లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. రాప్తాడు మండల పరిధిలోని సజ్జల కాలవ వద్ద రియశ్రీ ఆగ్రో ఫుడ్ ప్రైవేట్ చిక్కి తయారీ కేంద్రం పరిశీలించారు. అనంతరం చిక్కి తయారీలో ఉపయోగించే వేరుశనగలు, బెల్లం వంటి పదార్థాలను పరిశీలించారు. చిక్కీని నాణ్యతగా పిల్లలకు అందించాలని తయారు కేంద్ర కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తోందన్నారు. కావున ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న చిక్కీ తయారీ పట్ల కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని తెలియజేశారు.



## విద్యుత్ మీటర్లు బిగింపు ఉపసంహరించుకోవాలి...



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ఉపసంహరించుకోవాలని మండల రైతు సంఘం కార్యదర్శి పోలేపల్లి ముత్యాలప్ప డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏయి నీ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. రైతులు మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నంలో రైతుల వద్ద నుంచి ఆధార్ కార్డులు బ్యాంక్ అకౌంటు పుస్తకంలో విద్యుత్ అధికారులు సేకరిస్తున్నారని ఆయన మండిపడ్డారు

## చంద్రబాబు సభలకు వస్తున్న జన ప్రభంజనంతో వైసీపీలో వణుకు పుడుతోంది

**– రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే జగన్ ఇంటికి పోవాలి**

**– తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ**



పెనుకొండ, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయం నందు తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలంద రూ జగన్మోహన్ రెడ్డి ని ఇంటికి పంపాలని తెలియచేశారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక విపరీతమైన ధరలు పెంచుతూ పేదలపై భారం మోపారని తెలియచేశారు. అదేవిధంగా అంగనవాడి టీచర్లు తమ జీతాలను పెంచాలని నిరసన తెలియచేస్తే వారిని తొలగించడం సిగ్గుచేటని, ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కితీసుకోవాలని తెలియచేశారు. దొంగ ఓట్ల ను అధికంగా చేర్చి దొడ్డి దారిన గెలవాలని అనుకుంటున్న వైసీపీ నాయకులు ఆటలు ప్రజాఆగ్రహం ముందు మీ ఆటలు సాగవన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటనలకు వస్తున్న ప్రజాదరణ తో వైసీపీలో వణుకు పుడుతోందని తెలియ చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన ప్రజలు వైసీపీ ప్రభుత్వం ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకట రమణ, మాజీ ఎంపీటీసీ ఎస్ఎన్ గోవిందరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శాసన కోట వెంకటేష్, కురుభవాండ్లపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్, మాజీ ఎంపీపీ నరసింహులు, త్రివేంద్ర నాయుడు, మాజీ వైస్ సర్పంచి సుబ్రహ్మణ్యం, ఊటుకూరు రామచంద్ర చౌడప్ప, ఆదెప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లూరు గ్రామ పంచాయతీలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'



రొద్దం, మేజర్ న్యూస్ : రొద్దం మరియు నల్లూరు గ్రామ పంచాయతీలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొద్దం గ్రామ పంచాయతీ సర్పంచ్ కూమారి రూపా, ఎంపిపి చంద్ర శేఖర్, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఇఓఆర్డి కేశవరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు నీరుగంటి వేణుగోపాల్, సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, గంగాధరప్ప, ప్రధాన కార్యదర్శులు తొగుట రవిశంకర్, పవన్, తిప్పేస్వామి, రాజు, మండల విద్యాధికారిణి డాక్టర్ భాగ్యలక్ష్మి ఏపీకే విశ్వనాథ్ శంకర్ మరియు మండల అధికారులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచులు కోరారు. అధ్యక్షులు మీరగంటి మాట్లాడుతూ 27 కల్లా భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టారన్న మోదీ మోదీ కలను మనం గ్రామ గ్రామీణ ప్రాంతాలు నివసించే ప్రజల జీవితాలను వికసింప చేయడానికి ఈ వికసిద్భారత్ సంకల్ప యాత్రను గ్రామపంచాయతీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతున్నది. కనుక మన గ్రామంలోకి వచ్చినటువంటి వివిధ శాఖల అధికారులు తెలియజేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కన్యాక పరమేశ్వ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం వాసవి కన్యాక పరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుంతకల్లు శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి పాల్గోన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి అక్కడ వచ్చిన భక్తాదులతో పాటు ప్రసాదం అలంకరించి ఎమ్మెల్యే వైవిఆర్‌కు ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ గోప జగదీష్ ఎమ్మెల్యేను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, కౌన్సిలర్ మార్కెట్ వెంక టేష్ గోవింద నాయక్, తిక్క స్వామి స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు భక్తాదులు పాల్గొనడం జరిగింది. అలాగే నామాలు సెట్ ఆధ్వరంలో రాముని విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమం ఎమ్మెల్యే వైవిఆర్ చేతుల మీదుగా చేయించడం జరిగింది.



## వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**– శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికే పార్థసారథి**



పెనుకొండ, మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి సోమవారం సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాలేదు, వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడు, సంక్రాంతి కానుక, క్రిస్ మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశాం, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం వచ్చింది. జగన్, మందుబా బులను కూడా మోసం చేశారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతా నని జగన్ చెప్పారు. ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. కరెంట్ ఛార్జీలు పెంచారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారు. టీడీపీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదు, జగన్ వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచా రు. 200 యూనిట్లలోపు కరెంట్ ఉచితం అన్నారు కానీ ఇవ్వలే దన్నారు. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతు న్నాయి. ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుంది. వైసీపీ పాలనలో నష్టపోయింది.. బడుగు, బలహీనవర్గాలే వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. 29మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారన్నారు. టీడీపీ వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. 80 రోజులపాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత పనిచేయాలి. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాం. సంపద సృష్టించే మార్గం చూపించే బాధ్యత తెలుగుదేశం, జన సేన సంకీర్ణ ప్రభుత్వానిది. 3 రాజధానుల పేరుతో 3 ముక్కలాట ఆడుతున్నారు. రాష్ట్రంలో ఇసుక, మట్టి దోపిడీ చేస్తున్నారు. వైసీపీ పాలనలో గ్రానైట్స్ పరిశ్రమ యజమానులు కప్పం కట్టాల్సిందే. తల్లికి వందనం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 ఇస్తుంది. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాము. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. రక్షిత నీటి పథకం ద్వారా శుద్ధి చేసిన కుళాయి నీటిని అమలు చేస్తాము. పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తాం. పోలవరం పూర్తి చేసుంటే జిల్లాకు సాగునీరు అందేది. టీడీపీ పాలనలో ఆక్వారంగం దేశంలోనే అగ్రస్థానంలో ఉండేది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వా రైతులు మునిగిపోయారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారు. బీసీలకు ఏటా రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తాం అన్నారు. ఒక్క జగన్ వచ్చాక బీసీలకు రూపాయి ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఇంటికి వెళితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అని తెలిపారు.

## తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరికలు వెల్లువ

**– పార్టీలోకి చేరికలతో కిక్కిరిసిన కందికుంట కార్యాలయం**



కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరిన కదిరి పట్టణ వాసులు

కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి నియోజకవర్గం లోని కదిరి పట్టణంతో పాటు ఆరు మండలా ల్లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారు. ఓ వైపు వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉండగా, మరో వైపు సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న రుణంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు వెల్లువెత్తాయి. సోమవారం కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పట్టణంలోని నిజాంవలీ కాలనీలోని జెండామాను వీధిలో 50మంది ముస్లిం మైనార్టీ యువత, నానాదర్గా పకీర్లు కాంట్రాక్టర్ ఖాజావలీ ఆధ్వర్యంలో కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరారు. తలుపుల మండలంలోని ఓబుళరెడ్డిపల్లి పంచాయతీ గరికపల్లికి చెందిన 65 కుటుంబాల వారు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పార్టీలోకి చేరగా.. వారందరికీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కర్నల్ మైను, షాదాబ్‌లు ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరగా కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం అత్యధిక మెజార్టీ గెలవాలని, అందుకోసం ప్రజలవద్దకు వెళ్లి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, భార్గవరెడ్డి, మేడా శంకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపిన జయహెూ బీసీ ర్యాలీ



బుక్కపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేపట్టిన జయహెూ బీసీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం మండల టీడీపీ అధ్వర్యంలో నిర్వహించిన జయహెూ బిసి బైక్ ర్యాలీ తెలుగు తమ్ముళ్లు ల్లో జోష్ నింపింది. పుట్టపర్తి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రిష్ణాపురం పంచాయతీ నుంచి బైక్ ర్యాలీనీ ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ క్రిష్ణాపురం ,యాదాలంక పల్లి ,మారాల గరుగుతాండ మీదుగా పాముదుర్తి , అగ్రహారం ,గూనిపల్లి ,సిద్ధరాంపురం, చంద్రాయన పల్లి ,బుచ్చయ్య గారి పల్లి ,బుక్కపట్నం పురవీధుల మీదుగా స్థానిక బస్టాండ్ వరకు బైకు ర్యాలీ సాగింది. వైసిపి పాలనలో అనేకమంది బీసీలు అనేక రకాలుగా అణిచివేతకు గురయ్యారని పేర్కొన్నారు ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న బీసీ నేతలపై అనేక అక్రమ కేసులు బనాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఎన్టీఆర్ ,చంద్రబాబు కృషితో బీసీలకు తీసుకొచ్చిన అనేక చట్టాలను, రిజర్వేషన్లను తగ్గించి బీసీలకు ద్రోహం చేసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు . బీసీలకు రాజ్యాధికారం తీసుకొచ్చి వారిలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహానాయకులు టీడీపీ వ్యవస్థాప కులు స్వర్గీయ ఎన్టీఆర్ ,చంద్రబాబు కృషితో ఈరోజు అనేక మంది బీసీలు వివిధ రంగాల్లో ఉన్నత పదవులు అనుభవిస్తున్నారని కొనియాడారు. ఎన్ని జన్మలెత్తినా ఎన్టీఆర్ చంద్రబాబు రుణం తీర్చుకోలేనిదన్నారు . 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు .వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. ఈ ర్యాలీ లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు టీడీపీ మండల కన్వీనర్ మల్లిరెడ్డి ,నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు పత్తి చంద్రశేఖర్ ,అబ్దుల్లా లు తెలుగుదేశం పార్టీ బిసినాయకులు బోయ రామాంజి నేయులు ,సామకొటి ఆదినారా యణ, ,పల్లపు రవీంద్ర ,అంజినప్ప ,సయ్యద్ బాషా ,మంచినీళ్ళ రమ ణ గౌడ్ , మహిళ నాయకురాలు యశోద రాయుడు ,కల్యాణి ,రాధమ్మ ,మాధవి ,టీడీపీ మండల నాయకులు , కార్యకర్తలు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కందికుంట



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓరువాయి పంచాయతీ మారిశెట్టిపల్లి రామాల యం లో నిర్వ హించిన ప్రత్యేక పూజల్లో ఆహ్వానం మేరకు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొ న్నారు. స్థానిక నాయ కులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. అనంతరం కందికుంట వెంకటప్రసాద్ పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. గ్రామస్తులు, నాయకులు దృశ్యాల వలు కప్పి, పూలమా లలు వేసి ఘనంగా సన్మానించారు. తీర్థ ప్రసాదాలు అంద జేశారు.స్వామి వారినీ దర్శించుకొవడం సంతోషదాయకం అన్నారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ సింగల్ విండో ప్రెసిడెం ట్ అంజినప్ప, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, కిరణ్ , లక్ష్మీపతి నాయుడు, దేవేంద్ర గౌడ్, రమణా రెడ్డి, యువ నాయ కులు గుత్తా ప్రసాద్, సతీష్, గోపేన రాం ప్రసాద్, రమేష్, పతి, సురేష్, మోహన, శీన తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విరాళం..



నల్లచెరువు,మేజర్ న్యూస్ : మండల పరిధి లోని బొమ్మిరెడ్డిపల్లి శ్రీ రామ ఆలయంలో గ్రామ ప్రజలు సోమవారం పూజ కార్య క్రమాలు ఘనంగా నిర్వహిం చారు. టీడిపి మండల కన్వీనర్ రాజశేఖర్, అరుణ దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొని, విగ్రహాల ఏర్పా టుకు తమ వంతు సాయం గా లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

## నేడు జయహో బీసీ కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపాన నేడు జయహో బీసీ సదస్సు కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ మైలే శంకర్ తెలిపారు. నేటి ఉదయం 9 గంటలకు జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా మండలం ఎర్రవంకపల్లి నుండి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టి ఎర్రవం కపల్లి, కొత్తపల్లి తాండ, రెడ్డిపల్లి, కమ్మవారి పల్లి, నల్లసింగయ్య గారిపల్లి, నల్లమాడ క్రాస్, రాగానిపల్లి, గోపేపల్లి, రామాపురం, బొగ్గలపల్లి, చేరుకొని అక్కడి నుండి గట్లు క్రాస్ మీదుగా పుల గంపల్లి, దొన్నికోట, చెర్లోపల్లి, మూలప్ప గారి పల్లి, మసకవం కపల్లి, కురమాల, గంగాపురం, చౌటకుం టపల్లి, ఎద్దుల వాండ్ల పల్లి, ఎద్దుల వాండ్ల పల్లి తండా, నల్లమాడ మెయిన్ రోడ్డు, బడవాండ్లపల్లి, బాసం వారిపల్లి క్రాస్, నల్ల మాడ హై స్కూల్ రోడ్, పాత ఊరు నుండి నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్ వరకు ఈ బైకు ర్యాలీ నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నల్లమాడ ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన జయ హెూ బిసి సభలో పల్లె రఘునాథ్ రెడ్డి ప్రసంగి స్తారని, కావున ఈ కార్యక్రమానికి తెలు గుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ..

తనకల్లు, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో సోమ వారం మండల కేంద్రంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భవన రథయాత్ర పోస్టర్లను ఆవిష్క రించారు. ఈనెల 26న అనంతపురం పట్టణం లో జరుగు రథయాత్ర బంజారా భవన్ నుండి ప్రారంభమై టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదు గా నాయక్ నగర్ ముగింపు జరుగును. తనకల్లు మండలంలోని తాండలలో ఉన్న గోరు బంజారాలు ప్రతి ఒక్కరూ ఈ రథయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర జిల్లాల ఆలిండియా బంజారా సంఘాల తరపున కోరారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు మూడే ఉత్తమ నాయక్, సర్పంచ్ మూడే కాంతమ్మ, మూడే శ్రీరామ్ నాయక్, ప్రభాకర్ నాయక్, కొర్ర నాగభూషణ్ నాయక్, కొర్ర వీరా నాయక్, బి రవీంద్రనాయక్, ఎం. బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్‌గా అల్లాబకాష్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోకజ వర్గ మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్‌గా అల్లాబకాష్ నియామకం కాగా, సోమవారం పట్టణంలోని ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షాన్‌వాజ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైఎస్ షర్మిళ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. షర్మిళ బాధ్యతలు చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత దూకుడుగా వెళ్లడమే కాకుండా, ఎమ్మెల్యేలు సైతం పార్టీలోకి వచ్చి చేరుతున్నట్లు పేర్కొన్నారు. అల్లాబకాష్ మాట్లాడుతూ తన నియామ కానికి కృషి చేసిన వారందరికీ ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను నియమించిన పార్టీ అధ్యక్షులు షర్మిల,



సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కె.ఎస్. షానవాజ్, ఇతర నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు అమీర్‌సాబ్, అష్రాఫ్, మునికుమార్ ఇతర నాయకులు ఉన్నారు.

## రామ నామస్మరణలతో మారుమోగిన మడకశిర

మడకశిర మేజర్ న్యూస్ : అయోధ్య లో బాల శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన పురస్కరిం చుకొని సోమవారం భారీగా శ్రీరాముని కాషాయ పతాకాలను చేతబూని ద్విచక్ర వాహ నాల్లో రామ నామస్మరణలతో అశేష భక్తులు , ఆర్యవై శ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు ర్యాలీలు చేపట్టారు. ఈసందర్భంగా మడకశిర ప్రాంతంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి జోరుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మడకశిర పట్టణం, గ్రామాలలో వెలసిన ఆంజనేయ స్వామి , శ్రీరామ, దేవాలయాలతో పాటు ఇతర దేవాలయాల్లో సైతం ఉదయం నుండి ప్రత్యేకంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, నిర్వహించి ప్రత్యేకంగా అలంకరణలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పలు దేవాలయాల్లో ఉదయం 7.00 గంటల నుండి 12 గంటల వరకు ప్రత్యేక హెూమాలు, నిర్వహించడంతోపాటు పట్టణంలో ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకు రాముల విగ్రహాన్ని పల్లకిలో ప్రధాన రహదారుల గుండా భక్తులు రాముని భజన చేస్తూ ఊరేగించారు. గ్రామాలలో మహిళలు రామునికి, ఆంజనేయ స్వామికి హారతులు ఇచ్చారు. అనంతరం అయోధ్యలో విగ్రహ ప్రతిష్టాపన జరిగే వరకు ఆలయాల లో భక్తులు చూసుకొని రాముని పై భక్తి గీతాలు ఆలపిస్తూ, భజనలు చేస్తూ రామనామ జపాన్ని జపించారు. అనంతరం అయోధ్యలో బాలరా మని విగ్రహ ప్రతిష్టాపన, ప్రత్యేక పూజలు మహా మంగళారతి అనంతరం స్థానిక దేవాలయాల్లో అర్చకులు మహా మంగళారతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం తర్వాత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గృహాలలో, దేవాలయాలలో మహిళలు ప్రయత్నిస్తున్న దీపాల వెలిగించి దీప దర్శన ద్వారా



బలరామునికి హారతులు ఇచ్చారు. అయోధ్యలో జరిగే బాల రామా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని తిలకించడానికి పలుచోట్ల ఎల్ఈడి టీవీలను సైతం ఏర్పాటు చేసి ప్రజలు తిలకించే విధంగా చేయడం జరిగింది. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సైతం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించి అన్నదాన కార్యక్రమం వితరణ చేశారు. మడకశిర పట్టణంలో అయోధ్య రామాలయ నిర్మాణ సమయంలో సేవ కోసం వెళ్ళిన వారిని బజరంగ్ దళ్ వారు జారీ చేసిన గుర్తింపు కార్డు మూలంగా వారిని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.పట్టణంలోని మిట్టబండ ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆయన తనయుడు డాక్టర్ దినేష్ నేతృత్వంలో అనియులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా పట్టణంలో వివిధ వ్యాపారులు ఉదయం నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వారి యొక్క వ్యాపార సంస్థల స్వచ్ఛందంగా మూసి వేయడం జరిగింది.

## నూతన వస్త్రాలు పంపిణీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అయోధ్యలో బాల రాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం మండల పరిధి లోని నారప్పగారిపల్లికి చెందిన ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న చిరుద్యోగి మహేశ్వ రరెడ్డి తన గ్రామంలోని పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా దాత మాట్లా డుతూ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దేశ వ్యాప్తం గా పండుగ వాతావరణం నెలకొన్న సమయంలో తన పరిధిలోని నిరుపే దల కళ్ళలో ఆనందం చూడాలని ఆశించి నూ తన వస్త్రాలు పంపిణీ చేసి నట్లు తెలిపారు.



## శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి గ్రిల్ ఏర్పాటు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని డిసెంబర్ నెలలో విగ్రహావిష్కరణ జరిగింది. విగ్రహానికి రక్షణగా చుట్టూ అల్యూ మినియం గ్రిల్‌ను బుక్కపట్నం ఎమ్మార్వో కరుణాకర్ వేయిం చాడు బుక్కపట్నం గ్రామం బలిజ లు గ్రిల్ వితరణ చేసిన ఎమ్మార్వో కర్ణాకర్ ని గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.



## ఉచిత వివాహ పోస్టర్ల ఆవిష్కరణ

ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల రెవిన్యూ కార్యాలయం ఆవర ణలో సోమవారం జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాం త్ ఆధ్వర్యంలో వచ్చే 14వతేది శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి వారి ఆలయ ఆవరణలో శ్రీలక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో నిర్వ హించే ఉచిత వివాహ కార్యక్రమం పోస్టర్లు తహశీల్దార్ వై.రామ నాథరెడ్డి చేతుల మీదుగా ఆవిష్క రించారు. తహసీల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ జోగి శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కోడూరు శ్రీకాం త్ సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు సంయుక్త ఆధ్వర్యంలో 11జంటల పేద వధూ వరులకు నూతన వస్త్రాలు,మంగళసూత్రాలు తదితర సౌకర్యాలు కల్పించి ఉచితంగా వివాహాలు నిర్వహించడం అభినం దనీయమని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగేంద్ర, మండల సర్వేయర్ ఈశ్వర్, పురోహిత పూజారి పంచరత్న సురేష్ శర్మ, వీఆర్వోలు లోకేశ్వరి, శ్రీలత, గంగాధర్, సచివాలయం సర్వేయర్ వీణా, యువసేవకుడు మల్లెల రమేష్, ఉత్తమరెడ్డి, కిష్టప్ప, జోగి శ్రీదేవి ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన అగళి..





అగళి మేజర్ న్యూస్: అయోధ్యలో బాలరా ముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరిం చుకొని అగ్రైలో వేలాదిమంది శ్రీరామ భక్తులు శ్రీరాముని మూల విరాట్ విగ్రహాన్ని ఊరేగి స్తూ ర్యాలీగా వెళ్లడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అగళి లో మెయిన్ బజార్ లోని అన్ని దుకాణాల నిర్వాహ కులు స్వచ్ఛందంగా మూసివేసి అందరూ శ్రీరామ విగ్రహం ఊరేగింపులో పాల్గొని శ్రీరాముని ఫోటోతో గల టీ షర్టులు ధరించి, శ్రీరాముని కండువాలతోనూ, శ్రీరాముని జెండాలు చేత పట్టుకుని యువకులు, మహిళలు డీజే సౌండ్ తో కేరింతలు కొడుతూ శ్రీరామ జయరామ, జయజయ రామా అని పాటలు పాడుకుం టూ ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భం గా గ్రామంలోని యువకులు రెండు రోజులుగా మెయిన్ బజార్లో ఎక్కడ చూసినా కేసరి రంగు పేపర్ల తోరణాలు, శ్రీరాముని జెండాలు, శ్రీరాముని ఫ్లెక్సీ ఫోటోలతో హైవే మెయిన్ రోడ్డు లో పెద్దపెద్ద స్వాగత తోరణాలు, ఏర్పాటు చేయడంతో అగళి గ్రామమంతా కళకళలాడింది. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నుంచి అగళి లో వెలసిన శ్రీ రామ మూల విరాట్ విగ్రహానికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాపురం గ్రామం నుండి అగళి మీదుగా ఎంఎం పాళ్య మ్ గ్రామం వరకు ట్రాక్టర్లో శ్రీరాముని విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక పూలమా లలతో అలంకరించి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వేలాదిమంది యువకులు మహిళలు చిన్నారులు, శ్రీరామ భక్తులు చేరుకొని ర్యాలీ నిర్వహించారు. డిజె సౌండ్ తో ముఖ్యంగా మహిళలు, చిన్నారులు డాన్సులు చేస్తూ సంబరాల్లో మునిగిపోయా రు. అగళి చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా అందరూ అన్నదమ్ముల కలిసి ఊరంతా ఐకమత్యంగా శ్రీరాముని విగ్రహాన్ని ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## పరిగి మండలంలో పర్యటించిన మంత్రి



పరిగి, మేజర్ న్యూస్ : రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ సోమవారం పరిగి మండలంలోని ఊటుకూరు, ఎర్రగుంట, ఇట్టపల్లి, వన్నంపల్లి పంచాయతీలలోని గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్‌కు గ్రామ గ్రామాన విశేష ప్రజాదరణ లభించింది. వందల సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. ఆమె ప్రసంగాలకు వైసిపి శ్రేణులు పులకింతులయ్యారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతులు పట్టారు. అనంతరం ఎర్రగుంట పంచాయతీలో 27 కుటుంబలు టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవిత ప్రభాకర్, మండల కన్వీనర్ నరసింహమూర్తి, సర్పంచులు, దిలీప్, బాలు, మంజునాథ్ రెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :కూడేరు మండలంలోని పలు పోలింగ్ స్టేషన్లను సోమవారం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. కూడేరు మండలంలోని అరవ కూరు, కమ్మూరు, గొట్కూరులోని 240, 241, 242, 243, 245 పోలింగ్ స్టేషన్లను, కూడేరు గ్రామములోని పోలింగ్ కేంద్రాలు అయిన 250, 252, 252, 253, 254లను, ముద్దలాపురం గ్రామములోని పోలింగ్ కేంద్రాలు అయిన 235, 236, జల్లిపల్లి గ్రామములోని పోలింగ్ కేంద్రాలు అయిన 225,226 లను, కొర్రకొడు, కోర్రకొడు డ్యామ్ మరియు ఉదిరిపికొండ గ్రామములోని 225, 231, 232, 233, 234 పోలింగ్ కేంద్రాలను, శివరాం పేట, మరుట్ల గ్రామములోని 223,227,228 ,229 పోలింగ్ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ ఆత్మహత్య యత్నం.. చిన్నారి మృతి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పి. కొత్తపల్లి పంచాయతీ మల్లెంవారిపల్లికి చెందిన శ్రావణి, కుమార్తె శ్రావ్య (2) కుటుంబ కలహాలతో ఆత్మహత్యా యత్నం చేయడం జరిగిం ది. సంఘటనలో చిన్నారి శ్రావ్య మృతి చెందింది. భార్యాభర్తల సమస్యలతో ఫోన్లో సంభోదించుకొని తల్లి, కూతురు బావిలో దూకడంతో విషయం తెలుసుకున్న శ్రావణి తల్లి బోరున బావి దగ్గర కేకలు వేయడంతో.. రోడ్డున పోయే ఆటో డ్రైవర్ విషయం తెలుసు కొని తల్లిని కాపాడాడు. చిన్నారి ఆచూకీ లభ్యమైన సమయానికి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

పుట్టపర్తి మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార కోసం ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జగనన్నకు చెబుదాం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్య రేఖ, డిఆర్డిఏ పిడి నరసయ్య, గ్రామ , వార్డు సచివాలయ కోఆర్డినేటర్ శివారెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందెల నిర్ణిత గడువులో తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతా ల నుంచి ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలతో కూడిన వినతులను సమర్పిం చారు. మండల ప్రత్యేక అధికారులు మండలాలల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి, పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, మౌలిక వసతులను గుర్తించి జనవరి 31వ తేదీలోపు పూర్తి చేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో మరుగుదొడ్లు, రాంపులు ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు

# పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం..

### - వైయస్సార్ విజయ సంకల్ప పాదయాత్రలో ఎమ్మెల్యే దుద్దుకుంట

అమడగూరు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గంలోని ఆరు మండ లాల్లో బీడు భూము లను కృష్ణా జిల్లాల ద్వారా193 చెరువులకు నీరు నింపేందుకు పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గత నాలుగు రోజులుగా వైయస్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర సోమవారం భారీ జన సందోహం మధ్య పాదయాత్ర కొనసాగింది. తొలుత మండల కేంద్రంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగవ రోజు పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆమడగూరు, గాజు లపల్లి, పేరం వాండ్ల పల్లి,కొలిమి రాళ్లపల్లి, కొత్తూరు,చెర్లోపల్లి,కసముద్రం, మహమ్మదా బాద్ గ్రామాల్లో ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి మహిళలు హారతుల పట్టి ఆయా గ్రామాల్లోకి ఎమ్మెల్యేను ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి పుట్టప ర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు నింపి,తద్వారా ఈ ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తానని అప్పటి ప్రతిపక్షనేత హోదాలో తన సుదీర్ఘ పాదయాత్రలో మాటి చ్చారన్నారు. ఆ మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి జగనన్న పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాలో ఉన్న 193 చెరువులకు జీవో నెంబర్ 36 ద్వారా దాదాపు రూ .832 కోట్లు నిధులు మంజూరు చేసిన ఘనత ఒక జగ న్మోహన్ రెడ్డికే దక్కు తుందన్నారు. నాలుగవ రోజు వైయ స్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర దాదాపు 18 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి కవితా శివ శంకర్ రెడ్డి, వైఎస్సా ర్సీపీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, వైయస్సార్సీపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశాయి భారతి రెడ్డి, సర్పంచులు ఆదినారా యణ, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీనరసమ్మ, ఆది నారాయణ, మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, షబ్బీర్, శంకర, ఎంపీటీసీలు లక్ష్మీప తి, నాగరాజు, సురేం దర్ రెడ్డి, పెద్దపయ్య, శ్రీరాములు, సింగల్ విండో అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, బొట్టు స్వామి, మండ ల సచివాలయ కన్వీ నర్ జయప్ప, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్సిపి నాయ కులు నక్కల చిన్నప్ప, లోకేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎస్పాల్, నరసిం హులు, పొగాకు భాష, బచ్చా, పల్సర్ బాషా, ఇందుకూరు ప్రతాప రెడ్డి, కొండారెడ్డి, రమేష్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలం టీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాష్ట్రం అన్ని విధాల బాగుపడాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు కావాల్సిందే

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో 7, 8వ వార్డులలో ఇంచార్జ్ ఉప్పర రామాంజనేయులు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టి ఇంటింటికి తిరుగుతూ 2024లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుంది ఎవరు అధైర్య పడకండి ఎందుకంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటం ఖాయం అప్పుడు రాష్ట్రం అన్ని విధాలా బాగుపడుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువై ఉద్యోగస్తులకు నెలనెల జీతాలు ఇవ్వ లేకుండా యువతకు అన్యాయం చేస్తూ అన్ని విధాల రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు అందుకోసమే మనమందరం సైనికుల్లా పనిచేసే పార్టీ గెలుపు కోసం పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ కన్వీనర్ బొమ్మ మోహన్, మాధవ, మాలిక్ మోహన్, యుగంధర్ మూడో వార్డు సూరి, శివారెడ్డి, మస్తాన్, దస్తగిరి, శివ, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోపిడిలో వేడుకగా శ్రీరాముని శోభాయాత్ర



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అయోధ్యలోని బాల శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని మోపిడి గ్రామంలో సీతా సమేత రామలక్ష్మణుల శోభాయాత్ర వేడుకగా జరిగింది. సోమవారం సాయంత్రం గ్రామంలోని శ్రీరాముని ఆలయంలో తొలుత మహినీయుని చిత్రపటానికి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున హాజరైన గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర ను మేళతాళాల మధ్య వైభవంగా జరిపారు. గ్రామంలోని పురవీధుల వెంబడి సీతా సమేత రామలక్ష్మణులను దర్శనార్థం మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చిన్నారుల హారతులు, పలు బృందాల భజనలు, రామ కీర్తనలు శోభాయాత్రలో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో వెంకట దాస్, మాజీ సర్పంచ్ జంగడి గోవిందు, నాగభూషణం, ధనుంజయ, జగదీష్, అమర్నాథ్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రతిష్టలో భాగంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గల స్థానిక భాగ్యనగర్ లో శ్రీరామ భక్త హనుమాన్ దేవాలయంలో అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా భాగ్యనగర్ లో ఉన్న శ్రీరామ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారి పాండురంగ



చార్యులు ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామివారి, మూల విరాట్ కు పంచామృత అభిషేకాలు జరిపి, అనంతరం ఆకు పూజ అర్చనలతో, అలంకరించి తదనంతరం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, శ్రీ రామ నామ జపంతో భక్తితో పూజించి పూజారి పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ కార్యక్రమం జరిపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గురుస్వామి లక్ష్మీనారాయణ, గుమ్మనూరు నాగార్జున, హరి ప్రసాద్ రెడ్డి, వంశీ, నరేష్, బజరంగ్దళ్ కరాటి రవి, వెంకటేష్ నాయక్, అంగడి బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎస్మా చట్టం పెట్టడం హేయమైన చర్య - డా. పత్తి హిమబిందు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** సోమవారం అంగన్వాడీలను అనంతపురం పార్లమెంట్ టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పరామర్శిస్తూ మాట్లాడారు. నెలన్నరగా రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన కోరికలు తీర్చుకొనుటకు



ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీ లపై ఎస్మా చట్టం తెచ్చి, వారిని ఉద్యోగాల నుంచి తొలిగించే పని ప్రారంభించిన ఈ రాక్షస ప్రభుత్వానికి అతి కొద్ది రోజుల్లో నూకలు చెల్లిపోతున్నాయని, అంగన్వాడీ లకు టీడీపీ పార్టీ మద్దతు ఎప్పటికి ఉంటుంది.

# వైభవంగా మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని టవర్ క్లాక్ ఆవరణలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన వైభవంగా జరిగింది. సోమవారం రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, ఉప కార్యదర్శి నారాయణస్వామి, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పై తోట రఘు, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి మహర్షి విగ్రహం ప్రతిష్టించారు. ముందుగా అర్చకులు ప్రసన్న గణపతి పూజ నిర్వహించి మంత్రోచ్ఛరణ తదితర పూజల అనంతరం జై వాల్మీకి మహర్షి నినాదాల మధ్య అధ్యక్షుల వారి చేతులమీదుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గావించారు. ఈ నేపథ్యంలో అధ్యక్షులు బండి మాట్లాడుతూ అయోధ్యలో అందరి ఆరాధ్య దైవం సమాజానికి మానవ విలువలను తెలియపరిచిన రామాలయపున నిర్మాణం, శ్రీరామచంద్రుడు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న విషయం మనకు అందరికీ విధితమే. అద్భుతమైన అంతటి మహా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఇక్కడ రామాయణ సృష్టికర్త సమాజంలో బంధాలు, బాంధవ్యాలు, ఆప్యాయతలు తదితర అంశాలను తెలియపరచిన ఆదికవి మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ట చేయడం నా వాల్మీకి సామాజిక వర్గం జన్మ సార్థకమైందని భావోద్వేగమైన ప్రసంగం చేశారు. రాయదుర్గం పట్టణం కోటలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనులు త్వరలోనే పూర్తి అవుతాయని ఆయన చెప్పారు. ఆ వెంటనే రాజకీయాలకు అతీతంగా అందరి కలియకతో మా వాల్మీకి సోదరులు ఐకమత్యంతో వాల్మీకి కళ్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిరుపేద పెళ్ళికి విరాళం కుల, మతాలకు అతీతంగా ఆశించి వచ్చిన వారికి కాదనకుండా నిస్వార్థం తో సహాయం చేసి చేయూతనిస్తున్న వ్యక్తిగా వాల్మీకి సంక్షేమ సేవాసం అధ్యక్షులు అన్ని సామాజిక వర్గాల వారి మన్ననలు పొందుకుంటున్నారు. ఈ క్రమంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన అనంతరం వాల్మీకి సంక్షేమ సేవాసమితి సభ్యులతో కలిసి ఆ సేవా సమితి తరపున రాయదుర్గం పట్టణంలోని గుగ్గరట్టి ప్రాంతానికి చెందిన నిరుపేద ముస్లిం సోదరి ఫజిల్ వివాహం కు ఆమె తల్లి హసీనాబీకు రూ.5100లు విరాళం అందజేశారు. అనారోగ్య పరిస్థితుల కారణాలవల్ల ఆమె తండ్రి ఫక్రుద్దీన్ మరణించడంతో కష్టాల్లో ఉన్న ఆ నిరుపేద కుటుంబ సభ్యులు వాల్మీకి సంఘం అధ్యక్షులను కలిసి పరిస్థితి వివరించడంతో విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా వారికి ఆర్థిక సహాయం చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విగ్రహ దాతలు, ఆ సేవా సమితి మీడియా సలహాదారులు, సభ్యులు, వాల్మీకి సామాజిక వర్గం సహోదరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి 'వైస్సార్ ఆసరా' సభను జయప్రదం చేయండి: మండల వైసీపీ నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళల రుణమాఫీ లో భాగంగా రూ.6,350కోట్లు నిధులు విడుదల చేసేందుకు మంగళవారం ఉరవకొండకు సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని ఈ సందర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ మచ్చన్న, వైస్ ఎంపీపీ పుష్పవతి, మండల అగ్రి బోర్డు చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు రాజగోపాల్, కరుణాకర్, రమేష్ వీరు వైయస్ఆర్సీపీ నాయకులను, కార్యకర్తలను, ప్రజలను కోరారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం నందు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రుణమాఫీ లో భాగంగా హామీ నెరవేర్చేందుకు నాలుగో విడత ఆసరా కింద రూ.6350 కోట్లను ముఖ్యమంత్రి మంగళవారం ఉరవకొండలో విడుదల చేయుచున్నట్లు తెలిపారు. కావున పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తమ ప్రభుత్వం వచ్చే నాటికి



డ్వాక్రా సంఘాలలో మహిళలకు అప్పుఎంతైతే ఉందో దాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తామని ప్రజా సంకల్ప పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారని నాలుగో విడత జమతో ఇచ్చిన హామీని పూర్తి చేసి వైస్సార్ ఆసరా కింద మొత్తం రూ.25వేల కోట్లు మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నారని వెల్లడించారు. అలాగే బెలుగుప్ప మండలలో 775 స్వయం సహాయక సంఘాలలోని 7754 మంది మహిళ సభ్యులకు 5 కోట్ల 49 లక్షల 30 వేల 183 రూపాయలు నాలుగో విడత కింద జమా అవుతాయని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

## బాధితులకు రూ.6,65,000ల విలువైన చెక్కులను అందించిన ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి తెలిపారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. విడపనకల్లు మండలం చీకులగుర్కి గ్రామానికి చెందిన కజ్జి వనితమ్మ కు రూ.2,50,000లు, అదే మండలం కడదరబెంచి గ్రామానికి చెందిన అరుడప్ప గారి రాజమ్మకు రూ.65,000లు, వజ్రకరూరు మండలం వెంకటం పల్లి తండాకు చెందిన సభావత్ సరోజా బాయ్ కి రూ.3,50,000 లక్షలు చొప్పున విలువైన చెక్కులను బాధితులు ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. బాధితులు అనారోగ్య బారిన పడి వివిధ ప్రవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఖర్చు చేసిన మొత్తాన్ని కోరుతూ ముఖ్యమంత్రి సహాయనిధికి ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ద్వారా దరఖాస్తు



చేసుకున్నట్లు బాధితులు తెలిపారు. ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి మాట్లాడుతూ అనేక జబ్బులు నుంచి పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకానికి వర్తించని వ్యాధుల చికిత్స నిమిత్తం వెచ్చించిన ఖర్చులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించడం హర్షనీయం అన్నారు. బాధితులు సాయం మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, సాయం మంజూరు కోసం కృషిచేసిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ యాదవ్, దుద్దేకుంట సూరి, తిరుపాల్ యాదవ్, కాకర్ల నాగేశ్వరరావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సోమర జయచంద్ర నాయుడు, మాజీ ఎంపీపీ రామచంద్ర, వైకాపా సీనియర్ నాయకులు నేరమెట్ల తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భార్గవరాముడికి హారతి పట్టిన గ్రామస్తులు

**బాల మేధావి విద్యార్థులచే భారీ శ్రీ బాలరాముని ప్రతిష్టాపన మహోత్సవ ర్యాలీ**

**డి. హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలో కల్యం గ్రామంలో ఉన్న బాల మేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు అయోధ్యలో బాల రాముని ప్రతిష్టాపన సందర్భంగా విద్యార్థులు వనవాస రాముడు పట్టాభిరా ముడు వేషధారణలు ధరించి గ్రామంలో అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ ప్రజలు వేషధారణలో ఉన్న విద్యార్థులకు బిందెడు నీళ్లతో స్వాగతం పలికి మంగళ హారతులు పట్టారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ గ్రామస్తులంతా విద్యార్థుల వెంట నడిచి వారికి శ్రీరాముని పైన ఉన్న భక్తి భావాన్ని చాటారు. సీతారాములు మరియు ఆంజనేయ



స్వామి వేషాధారణలు చూసి గ్రామస్తులు ముగ్దులయ్యారు. ఈ కార్యక్రమంలో కల్యం గ్రామ భజన బృందం, గ్రామ సర్పంచ్ పుష్పవతి నాగరాజు మరియు కరస్పాండెంట్ వన్నూరు స్వామి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికున్ని ఆదుకోవాలి : ఏఐటీయూసీ




ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లో బీసీ కాలనీ లో ఉండే భవన నిర్మాణ కార్మి కుడు వెంకటేష్ పని నిమిత్తం వెళ్తుండగా బస్సు ఢీ కొనడంతో కాలు విరిగిం దని, ప్రభు త్వం నుంచి ఎటు వంటి సహాయం అందడం లేదని సోమవారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా నాయకులు రామ చంద్ర, సిపిఐ మండలకార్యదర్శి చలపతి సహాయకా ర్యదర్శి సుధాకర్, రమణ లు పరామ ర్శించారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమనికి సంబదించిన నిధులు దాదాపు 11 వందల కోట్లు రూపాయాలు రాష్ట్ర ప్రభుత్వం దారిమల్లించి భవన కార్మికుల పొట్ట కొట్టిందని భవన నిర్మాణ సంక్షే మము ద్వారా అనేక కార్య క్రమాలు అమలు జరిగేవన్నారు. ఇప్పుడు ఏ మాత్రం కార్మికులును ఆదుకొనే పరిస్థితి లేదని, లక్షలా ది మంది కార్మికులు పనులు లేక రోడ్డున పడే పరిస్థితి వచ్చిం దని రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్పటికైన భవన నిర్మాణ కార్మికుల నిధులు విడిచి కార్మికు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీలను నయవంచన చేసిన ముఖ్యమంత్రి

**– జనసేన అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికలకు ముందు నా అక్కచెల్లెళ్లు అంటూ అంగన్వాడీలకు తెలంగాణలో కంటే వెయ్యి రూపాయలు అధికంగా జీతం ఇస్తానని నమ్మబలికిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు అదే అంగన్వాడి అక్కచెల్లెమ్మల ను నయా వంచనకు గురి చేశారని... అనంతపురం 9వ నంబర్ అంగన్వాడి సహాయకురాలు సరిత ఆత్మహత్యయత్నానికి ప్రభుత్వ నిరంకుశ వైఖరే కారణమని జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి.సి.వరుణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చిన్నపాటి జీతాలతో పనిచేస్తున్న వారిపట్ల సానికూల దృక్పథంతో ఆలోచన చేయాలి కానీ... ఒక నియంతల హక్కుల సాధన కోసం పోరాడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించడం దుర్మార్గపు చర్య అన్నారు. ఇక మరోవైపు అంగన్వాడి మహిళలపై పాలక పక్షానికి చెందిన సోషల్ మీడియా వారు పైశాచికంగా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. అంగన్వాడి అక్కచెల్లెమ్మలకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అండగా నిలుస్తారని ఈ సందర్భంగా టి.సి.వరుణ్ భరోసా ఇచ్చారు

## ఆర్గనైజేషన్ కంపెనీ ప్రారంభోత్సవం..

నల్లచెరువుమేజర్ న్యూస్ : మండల కేంద్రము లో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ ప్రారంభోత్సవంను ఎం చంద్రానాయక్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ శకుంతల, వ్యవసాయాధికారి భారతి పాల్గొని వారి చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు.రైతులకు అవసరమైన వాటిని అందుబాటులో తెస్తూ మర్యాద పూర్వకంగా నడుచు కొని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఎఫ్.టి.వో ల ద్వారా రైతులు సేవలు అందించాలనే ఉద్దేశం తో ప్రారంభించిన వెంకటేష్ నాయక్ ను పలువురు అభినందించారు.

## రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముందస్తు అరెస్ట్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేడు ఉరవకొండ పర్యటన సందర్భంగా రైతు సంఘం నాయకులను సోమవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు ను కందుకూరు గ్రామంలో పోలీసులు నోటీసులు అందజేసి హౌస్ అరెస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపూర్ జిల్లా ఉరవకొండ వస్తున్న సందర్భంగా ముందస్తు హౌస్ అరెస్టు చేసి నిర్బంధించడం చాలా దారుణమన్నారు.వరస కరువలతో అనంతపురం జిల్లా రైతాంగం వ్యవసాయ కూలీలు వలస బాటలు పడుతున్న తరుణంలో తక్షణం పంట నష్టపరిహారం అందించి కరువు మండలాల కింద వనస సహాయ చర్యలు చేపట్టాలని రైతు సంఘం ప్రజాసంఘాలు నాయకులు ముఖ్యమంత్రికి విన్నవించే అవకాశం లేకుండా ప్రజాసంఘాల నాయకుల్ని ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం జరుగుతోందన్నారు. గతసారి పుట్టపర్తి వచ్చినప్పుడు రైతులు ఎంతో ఆశగా మాకు ఏమైనా చేస్తారని ఎదురు చూశారు. ఏమాత్రం రైతుల గురించి మాట్లాడుకోకుండా ఆ బహిరంగ సభలో తిరిగి వెళ్లిపోయారని తెలిపారు.



# రైతు కళ్ళలో సంతోషాన్ని నింపడమే.. సీఎం జగన్ ధ్యేయం

**– 4వ రోజు విజయ వంతంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పాదయాత్ర**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలో 193 చెరువులకు, నీళ్లు తెచ్చే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దు కుంటే శ్రీధర్ రెడ్డి డాక్టర్ వైయస్సార్ రైతు సంకల్ప పాదయాత్ర చేపట్టారు. అందులో భాగంగా సోమవారం, మండలంలోని ఎం.బి క్రాస్ నుండి, సున్నం పల్లి క్రాసు, రామయ్య పేట, దాదిరెడ్డిపల్లి, గౌరాపురం, బాలప్ప గారిపల్లి వరకు ఎమ్మెల్యే నాయకులు ,కార్యకర్తలు కలిసి నాలుగో రోజు పాదయాత్ర విజయవంతంగా సాగించారు. అంతకుముందు ఎంబి క్రాస్‌లో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతుల కళ్ళలో ఆనందాన్ని నింపి, రైతుల సహకా రాన్ని నిజం చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధికంగా నిధులు ఇచ్చి చెరువులకు నీళ్లు నింపడానికి సహకారం అందించార న్నారు. రైతులు, ప్రజలు సీఎంను గుర్తు పెట్టుకోవాల న్నారు. తెలుగు దేశం పాలనలో నీరు , చెట్టు పేరుతో భారీగా దోచుకున్నారని. ఆరోపించారు 2024 లో మరొకసారి జగన్ మోహన్ రెడ్డిని గెలి పించి, ఈ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడా ల్సిందిగా ఆయన కోరారు. అంతకు ముందు ఎంబి క్రాస్ లో నాయకులు, కార్యక ర్తలు భారీ



గజమా లతో ఎంఎల్ఏ కు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి సైతం పాదయాత్రలో పాల్గొన్నారు. కార్య క్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ శామీర్ భాష మండల కన్వీనర్, రాజు నాయుడు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, ఆనంద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోళ్ల కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, బైరి శెట్టి, హరి, చంద్ర, తో పాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## 28న జరిగే ప్రొఫెషనల్స్ వింగ్ మీటింగ్ ను విజయవంతం చేయండి

**– నియోజకవర్గ సమన్వ యకర్త గుండుమల తిప్పే స్వామి**

మడకశిర మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆదేశంతో నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఈనెల 28 న ఆదివారం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ తరుపున యాదవ కళ్యాణ మంటపంలో ప్రొఫెషనల్స్ కనెక్ట్ విత్ లీడర్ టౌన్ హాల్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సమావేశానికి మడకశిర నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు, ఐటీ ప్రొఫెషనల్స్ , ఇతర రంగాల వుంటున్న నిపుణులు , గుండుమల తిప్పేస్వామి సారథ్యంలో జరుగుతున్న ఇంటరాక్టివ్ సెషన్లో పాల్గొని విజయవంతం చేయవల సిందిగా కోరింది. ఈ కార్యక్రమంలో టిపిటి హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శివరాజ్, మడకశిర టీపీడబ్ల్యు అసెంబ్లీ అధ్యక్షుడు నాగరాజు, సభ్యుడు రవి బాబు పాల్గొంటున్నట్లు తెలిపింది.

## నేటి నుంచి హజరత్ సయ్యద్ హైదర్ షావలి (నానా) ఉరుసు



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని మదన పల్లి రోడ్డులో ఉన్న హజరత్ సయ్యద్ హైదర్ షా వలి (నానా) ఉరుసె షరీఫ్ మహెూ త్సవం ప్రారం భం కానున్నట్లు అధ్యక్షులు కే.ఎం. భాషా తెలి పారు. 23న మహెూ త్సవం, 24న ఉరిసే షరీఫ్, 25న జియారత్ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. మహెూత్సవానికి ఎంపీ గోరంట్ల మాధవ్ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ నజీమ్యాస సాదిక్ హాజరుకాను న్నట్లు పేర్కొన్నారు. 23 న 10 గంటలకు 10:30 నుండి 12 గంటల వరకు ఫకీర్ల జల్సా కార్యక్రమం, 30 వరకు 24వ తేదీ రాత్రి గొప్ప కావాలి కార్యక్రమం ఉంటుం దని, ప్రతి ఒక్కరూ ఉరుసు మహెూ త్సవంలో మాత్రం పాల్గొనాలని గౌరవ అధ్యక్షులు కర్నల్ నిజాముద్దీన్, కన్వీనర్ కే ఎండి ఎజాజ్ అలీఖాన్, కోశా ధికారి జియావుద్దీన్, సభ్యులు కోరారు

## చలో విజయవాడ కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు చేప ట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టగా, కదిరి రైల్వేస్టేషన్లో అంగన్వాడి నాయ కురాళ్ళను, సిఐటియు నాయకులను పోలీసులు అడ్డగించి అరెస్టు చేసి స్టేషన్ కి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించక పోగా, ఎక్కడికక్కడ అంగ న్వాడీలను నిర్బం ధించడం చాలా అన్యా యం అన్నారు. ప్రభు త్వం అంగన్వాడీల న్యాయమైన సమ స్యలు పరిష్కరిం చాలని కోరారు. నిరవ ధిక దీక్ష చేస్తున్న అంగ న్వాడి కార్యకర్తల పట్ల రాష్ట్ర ప్రభుత్వ దమన కాండ ను అంగన్వాడీ నిరసిస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వా డీల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి యూనియన్ నాయకులు మా బున్నీసా, సువర్ణ, చంద్రకళ, లక్ష్మీదేవి, సుజాత, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. సుబ్బిరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, జివిల్ నరసింహులు, జగన్మో హన్, బాబ్జాన్, తదిత రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల జీవితాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైకాపా ప్రభుత్వ బెదిరింపులకు భయపడి విషద్రావం త్రాగి ప్రాణాపాయ స్థితి లో చికిత్స పొందు తు న్న అనంతపురం నగ రానికి చెందిన 9వనెం బర్ అంగన్వాడి సెంటర్లో సహాయకూరాలిగా పనిచేస్తున్న డి.సరితని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెంద్యాల శ్రీలత సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గత 40 రోజుల నుంచి న్యాయపరమైన డిమాండ్ల అమలు కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు మరియు సహాయకుల ప్రధాన డిమాండ్లను వైకాపా ప్రభుత్వం అమలు చేయకపోగా విధులలో నుంచి తొలగించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడంతో సరిత తన ఉద్యోగం ఎక్కడ పోతుందో నన్న భయంతో తీవ్ర మనోవేదనకు గురై విషద్రావం త్రాగి ఆత్మహత్య చేసుకోవాలనుకుందని ఈ జగన్ రెడ్డి ఒక నియంతలా వ్యవహరిస్తూ ప్రజలపై కక్షగట్టి పరిపాలన సాగిస్తున్నాడని ఏ అంగన్వాడి కర్యకర్తకుడా తమ ఉద్యోగం పోతుందేమోనని భయపడవలసిన పనిలేదని ఇక 2నెలలు ఆగితే వచ్చేది జనసేన టీడీపీ ప్రభుత్వమే అని మీ అన్ని రకాల డిమాండ్లను పరిష్కరించే బాధ్యత పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట భారతీయులందరికీ గర్వకారణం

**– బిజెపి పట్టణ అధ్యక్షుడు కరణం నగేష్ బాబు**

హిందూపురం మేజర్ న్యూస్:–550 సంవత్సరాలు పోరాట ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా భారతజాతికి దక్కిన గౌరవం. అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా నిర్వహించడం దీనిని ప్రపంచ వ్యాప్తంగా భారతీయులంతా వీక్షించడం ఎంతో అమోఘమని హిందూపురం బిజెపి పట్టణ అధ్యక్షుడు కరణం మహేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఊరిలోని ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. అందులొ భాగంగా మన హిందూపురం అసెంబ్లి , పట్టణంలోని దాదాపు అన్ని గుళ్ళలలొ పూజలు అన్నదానం, అయొధ్యలొ జరుగు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంను భారీ స్క్రీన్ లలొ వీక్షించడానికి ఏర్పాట్లు చెసి ఒక పెద్ద పండుగలా భక్తి శ్రద్దలతొ ప్రతి దేవస్థానంలొ శ్రీరాముల వారికి పూజలు నిర్వహించి. భక్తి పరవశంతొ తన్మయత్వం చెందెలా ఈ కార్యక్రమం చరిత్రలో ఒక నిలవటద్దంగా నిలిచెలా చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజే స్తున్నాను. ఇదె స్ఫూర్తితొ భవిష్యత్తులో అనేక కార్యక్ర మాలు చేసి సనాతన దర్మం కాపాడాలని కోరారు.



## శ్రీరామాంజినేయుల ఆలయాల్లో ఉత్సవాలు



రొళ్ల, మేజర్ న్యూస్ : అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా కార్యక్రమం జరిగిన నేపథ్యంలో పురస్కరించుకొని రొళ్ల మండలంలోని రొళ్ల,రత్నగిరి, అవినకుంట, మల్లసముద్రం, ఎం రాయపురం, పిల్లిగుండ్లు, అగ్రహారం తదితర గ్రామాల్లో వెలసిన శ్రీ రామాంజినేయుల దేవాలయాల్లో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మల్లసముద్రం గ్రామం సమీపంలో వెలసిన శ్రీరాముని దేవాలయంలో జరిగిన ఏలే రామాపురం పిఠాధిపతి హనుమంతనాథ స్వామీజీ ఉత్సవంలో పాల్గొన్నారు. ఆలయాల్లో మూలవిరాట్ లకు ప్రత్యేక అలంకరణ, మహిళలచే జ్యోతులు, గ్రామాల్లో స్వామి వారి చిత్ర పటాలు, విగ్రహాలు ఊరేగింపు, అభిషేకం, వివిధ హెూమాలు, తీర్థ ప్రసాద వినియోగం, ఆలయాల్లో భజన, అన్న దాన కార్యక్రమాలతో పాటు తదితర దేవత కార్యక్రమాలను విశ్వ హిందూ పరిషత్ భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యాకులు స్వామి వారి సేవ లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించి తమ మొక్కులు తీర్చుకున్నారు.రొళ్ల,మల్లాసముద్రం గ్రామాల్లో నిర్వహించిన ఉత్సవంలో జడ్పీటీసీ అనంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణప్రతిష్ట

### - సందర్భంగా ఊరూరా సంబరాలు..



లేపాక్షి మేజర్ న్యూస్: అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సోమవారం నాడు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం లోనూ ఉదయం నుండి ప్రతి దేవాలయం లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళలు,మంగళ వాయిద్యాలతో ఊరేగింపులు నిర్వహించి సంబరాలను జరుపుకున్నారు. ఇంటింటా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. అదేవిధంగా లేపాక్షి, కంచిసముద్రం, సిరివరం, మానేపల్లి, పులమతి ,సడ్లపల్లి, కోడిపల్లి, చోళసముద్రం, బిసలమానేపల్లి, నాయనపల్లి, కల్లూరు, కొండూరు గ్రామాలలో దేవాలయాలలో ఉదయం నుండి ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ,హిందూ బంధువులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో భజనలు , ఊరేగింపులు చేసి సంబరాలను జరుపుకున్నారు.

## పిడిఎస్‌యు నగర నూతన కమిటీ ఎన్నిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని రాజీవ్ కాలనీ పంచాయతీ రామయ్య కాలనీ ఓపిడిఆర్ కామ్రేడ్ రామకృష్ణ భవనంలో పిడిఎస్‌యు నూతన టౌన్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర ప్రధాన కార్యదర్శిగా కే సాయికిరణ్, టౌన్ అధ్యక్షుడిగా కే దూద్ పీర్, టౌన్ ఉపాధ్యక్షులు డి కళ్యాణ్, టౌన్ సహాయ కార్యదర్శి జి హరీష్ రెడ్డి , టౌన్ కోశాధికారి టీ మనోజ్ రెడ్డి, టౌన్ కమిటీ సభ్యులు ఎం .శ్రీనాథ్, వై. శేకర్, వై .గోపాల్ రెడ్డి, ఎం. అరుణ్ ,సి .బాలుపోతన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తానని ఇంతవరకు విడుదల చేయకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ యువకులనుమోసం చేస్తున్నారని విమర్శించారు.అనేకమంది నిరుద్యోగులు కోచింగ్ల పేరుతో సంవత్సరాల తరబడి శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగులు ఈరోజు రోడ్ల పాలైన పరిస్థితి ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఖాళీగా ఉన్నటువంటి డీఎస్సీ పోస్టులను, జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే రాబోయే రోజుల్లో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## పేకాట రాయుళ్ళ అరెస్టు

మడకశిర మేజర్ న్యూస్ : గుట్టుగా గ్రామీణ ప్రాంతంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న జూద కేంద్రంపై పోలీసులు మెరుపు దాడి చేసి పేకాట రాయుళ్ళను అదుపులో తీసుకున్న సంఘటన సోమవారం వెలుగుచూసింది.ఇందుకుసంబంధించి పట్టణ ఎస్ఐ సాకే లోకేష్ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మడకశిర నగర పంచాయతీ పరిధిలోని చీపులేటి గ్రామ సమీపం లోనిపంట పొలాల్లో పేకాట జరుగుతున్నట్లు తమకు పక్క సమాచారం అందినన్నారు.సమాచారం అందిందే తడువుగా సిబ్బందితో కూడి మెరుపు దాడి చేయగా జూదం ఆడుతున్న ఐదుమందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. జూదరల నుండి రూ 10,600 ల నగదును, ఆరు ద్విచక్ర వాహనాలు వారు ఉపయోగిస్తున్న ఐదు చరవాణి లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామన్నారు.



## బీసీలకు రక్షణ చట్టం టిడిపితోనే సాధ్యం - సామకోటి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల కేంద్రంలోని చెర్లోపల్లి గ్రామం లో టిడిపి పార్టీ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలతో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడింది టిడిపి పార్టీ అన్నారు. అదేవిధంగా 2024 లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని బీసీలకు ప్రత్యేక చట్టం తేవడం తథ్యమన్నారు.మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అనంతరం రిజర్వేషన్లను పెంచి పదవులు ఇచ్చి బీసీలకు కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందని కొనియాడారు. అదేవిధంగా ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు. ఇటువంటి తరుణంలో బీసీలందరూ ఏకతాటిపై ఉంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీకి అండగా ఉండి చంద్రబాబు ను ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అన్ని వర్గాల వారు పార్టీకి అండగా ఉండాలని బీసీ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెన్నకేశవ రెడ్డి, శివయ్య, వెంకటేష్, నాగరాజు, నాగప్ప, చెరువు కుల్లాయప్పా, రాగెప్ప, నియోజకవర్గ బీసీ నాయకుడు చెన్నప్ప, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం



రొళ్ల, మేజర్ న్యూస్ :రాష్ట్రములో మాజీ సీఎం చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం నియోజకవర్గం లోని ముదిగుబ్బ మండల కేంద్రంలో జరిగిన జయహెూ బీసీ సదస్సు కార్యక్రమానికి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు మొట్టమొదటిగా బీసీల కోసం 24 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీలకు రాజ్యాధికారం కల్పించి బీసీలు అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటే బీసీలని ఆయన గుర్తించారు. తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అధికారం రావడంతో 24 శాతం ఉన్న రిజర్వేషన్ ని 34 శాతం పెంచి 156 కులాల బీసీలను గుర్తించి బీసీ ఫెడరేషన్ ఏర్పాటుచేసి బీసీలకు రాజ్యాధికారం కల్పించి బీసీలకు అనేక పని ముట్లు రాయితీ లు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ సైకో ముఖ్యమంత్రి 34 శాతం ఉన్న రిజర్వేషన్ 10 శాతం రిజర్వేషన్ తగ్గించి 24 శాతం కుదించడం వల్ల 16,800 మంది బీసీలు రాజ్యాధికారం కోల్పోయారన్నారు.56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్లు కుదువ పెట్టి కొన్ని వేల కోట్ల రూపాయలను దారి మళ్లించిన ఘనత కూడా ఈ సైకో ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 72 బీసీ నాయకులు హత్య చేయించిన ఘనత 2650 మంది బీసీ నాయకులను జైలు పంపించిన ఘనత కూడా ఈ సైకో ముఖ్యమంత్రి కే దక్కిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు రాబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బీసీలందరూ ఏకమై రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసేవరకు ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలన్నారు.

## అంగన్వాడీల ఉసురుతీస్తున్న వైసిపి ప్రభుత్వం...

### - జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు క్షేత్రస్థాయిలో విశేష సేవలందిస్తూ.. వారిలో పౌష్టికాహార లోపాన్ని నివారిస్తూ గణనీయంగా మాత శిశు మరణాలను అరికట్టడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడి అక్కచెల్లెమ్మల ఉసురును వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం తీస్తోందని జనసేన రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా వారిపై ఎస్మా ప్రయోగించడం తోపాటు తాజాగా వారిని విధుల నుంచి తొలగించాలని ఆదేశాలు ఇవ్వడం పోలీస్ చర్యలకు దిగడం వంటి కారణాలతో అంగన్వాడీ అక్కచెల్లెమ్మలు తీవ్ర మనస్థాపానికి గురయ్యారన్నారు. ఈ క్రమంలోనే సోమవారం అనంతపురం పిడి కార్యాలయం వద్ద 9వ నంబర్ అంగన్వాడి హెల్పర్ సరిత ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జరిగిందన్నారు. అంగన్వాడీ హెల్పర్ సరితకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా జనసేన టిడిపి ప్రజా ప్రభుత్వం స్థాపిస్తే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని భవాని రవికుమార్ భరోసా ఇచ్చారు. అంగన్వాడి హెల్పర్ సరిత ఆత్మహత్యాయత్నానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తూ ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని.. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని భవాని రవికుమార్ డిమాండ్ చేశారు.

## కోదండ రామస్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఆయోధ్య రామ మందిరంలో శ్రీబాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం ఖాద్రీ లక్ష్మీ నరసిం హస్వామి ఆలయంలో గల కోదండ రామస్వామి వార్లకు విశేష అభిషేక సేవ, అస్థాన పూజా ధికార్యక్రమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఆయో ధ్యలో శ్రీరాములవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమమును భక్తులు అందరు ప్రత్యేక్షముగా విక్షించుటకుగాను కళ్యాణ వేదిక పైన స్వామి వారి చిత్ర పతం ఏర్పాటుచేసి సదరు వేదిక వద్ద పెద్ద టి.వి.తెరను ఏర్పా టుచేసారు. కార్య క్రమంలో పాల్గొన భక్తాదులకు స్వామి వారి నివేదన ప్రసాద ము పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ జెరిపిటి గోపాల క్రిష్ణ, ఆలయ కార్యని ర్వహణాధికారి వెండి దండి శ్రీనివాస రెడ్డి తో పాటు ఆలయ అర్చ కులు, భక్తులతో పాటు భజన భృందము వారు పాల్గొన్నారు.

## శ్రీరామ స్మరణతో మారుమోగిన బుక్కపట్నం..

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో సోమవారం అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట భాగంగా బుక్కపట్నం పురవీధుల వెంట శ్రీరాముని ఫోటోలతో డబ్బులు వాయిద్యాల మధ్య శ్రీరామ స్మరణ చేసుకుంటూ ఊరేగింపు జరిపారు అన్న ప్రసాదాలతో పాటు భక్తి భావం తెలియజేసేలా గ్రామస్తులందరూ కలిసి ఒక వేడుకల జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంకే లక్ష్మీనారాయణ పెయింట్ వెంకటేష్ బుక్కపట్నం మేజర్ సర్పంచ్ రాజు దాసరి శ్రీనివాసులు గ్రామ పెద్దలు , బుక్కపట్నం భక్తాదులచే ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా పి. గోవిందు, ఎన్ లక్ష్మయ్య




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా అనంతపురం జిల్లాకు చెందిన పి. గోవిందు, ఎన్ లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈనెల 20, 21 తేదీలలో మంగళగిరిలో జరిగిన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికలో భాగంగా తమను రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందు, లక్ష్మయ్యలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు చేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధుల సంక్షేమం కోసం పాటుపడతా ఎమ్మెల్యే దుద్దుకుంట

### – శ్రీ మాతృశ్రీ వృద్ధా శ్రమంలో వృద్ధులకు మెడిసిన్, పండ్లు పంపిణీ



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గాజులపల్లి సమీపంలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో వృద్ధు లకు మెడిసిన్, పండ్లు ప్రముఖ కంటి వైద్య నిపుణుడు బొగ్గు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తమ పాదయాత్రలో భాగంగా శ్రీ మాతృ శ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధుల ను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వృద్ధులును ఎంతో ఆప్యా యంగా పలకరించి, వృద్ధుల యోగ క్షేమాలు ఆశ్రమ నిర్వాహకురాలు అరు ణ జ్యోతితో ఎమ్మెల్యే దుద్దుకుంట అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధుల కు, మెడిసిన్ తో పాటు, పండ్లు ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆశ్రమ నిర్వా హకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ ఆశ్రమంలోని వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, ప్రముఖ కంటి వైద్యులు బొగ్గు సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వివర్స్ కాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల ఉత్సవాలు



హిందూపురం మేజర్ న్యూస్:–అయోధ్యలో సోమవారం నాడు శుభ ముహూర్తాన అభిజిత్ లగ్నమందు శ్రీ బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా అందరూ పర్వదినంగా ఉత్సవాలు జరుపుకున్నారు. అదేవిధంగా హిందూపురం మండలం కిరికెర గ్రామపంచాయతీ వీవర్స్ కాలనీలోని సీతారాముల వారి ఆలయంలో హిందూ బంధువులంతా కలిసిన పండుగ వాతావరణాన్ని అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుపుకున్నారు. శ్రీరాములవారిని పల్లకిలో వీవర్స్ కాలనీ గ్రామ వీధుల్లో మంగళ వాయిద్యాలతో భజన సంకీర్తనలతో ఊరేగించి అనంతరం భక్తులకు అన్న ప్రసాదాల వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేస్తున్న బార్లు, రెస్టారెంట్లను సీజ్ చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుపుతున్న రెస్టారెంట్లు, బార్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సూపరెండెంట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బాల కృష్ణకు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని వాగ్దానాలు చేసి రాష్ట్రంలో మద్యాని ఏర్లే పారిస్తూ విపరీతమైన రేట్లు పెంచేస్తూ ఆదాయమే పరవావదిగా నశ్విరకం మద్యాన్ని సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చలగటం ఆడుతున్నారుని.అనంతపురం జిల్లా వ్యాపితంగా పలు నియోజకవర్గాలు మండలాలలో ఉన్నటువంటి మద్యం దుకాణాలు బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లోసింగ్ టైం అయిపోయిన తర్వాత షాపుల షట్టర్లను క్లోజ్ చేసి దొడ్డిదారిన తెల్లవారుజామున 5 గంటల వరకు బ్లాక్ లో మద్యం విక్రయాలు చేస్తున్నారు.జిల్లాల్లో ఎక్కడ చూసినా మద్యం విచ్చలవిడిగా హైవే లో ఉన్న ఫ్యామిలీ రెస్టారెంట్, దాబా లో దొరుకుతున్నది, గౌరవ సుప్రీంకోర్టు సూచనలనుపరిగణ లోకి తీసుకోకుండా పాఠశాలలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, కోచింగ్ సెంటర్లు, జనావాసాల మధ్య మద్యం దుకాణాలు బార్ అండ్ రెస్టారెంట్లు ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రజలకు తీవ్ర సౌకర్యం కలుగుతున్నది. కావున తమరు తక్షణమే ప్రజా ప్రయోజనాల రీత్యా జనావాసాల మధ్యన ఉన్నటువంటి మద్యం షాపులు బార్ అండ్ రెస్టారెంట్లను నగరం పట్టణ కేంద్రాలకు దూరంగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని బార్ అండ్ రెస్టారెంట్ల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆనంద్ కుమార్ నగర కార్యదర్శి మోహన్ కృష్ణ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుజయ నగర అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతలో బాహుబలి ఎగ్జిబిషన్ ప్రారంభం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని గుత్తి రోడ్డు లోని మార్కెట్ యార్డ్ పక్కన బాహుబలి భారీ సెట్టింగ్ తో ఎగ్జిబిషన్ ను సోమవారం ప్రారంభించారు నిర్వాహకులు షణ్ముఖ, రఘు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అనంత నగరవాసుల ఆహ్లాదం కోసం చల్లటి సాయంత్రం వేళలో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపే విధంగా నిర్వాహకులు షణ్ముఖ ఎన్నో లక్షలు ఖర్చు చేసి బాహుబలి భారీ సెట్టింగ్ ఏర్పాటు చేశారన్నారు. లోపల కూడా బాహుబలి చిత్రంలోని పలు కీలక సన్నివేశాల ఛాయా చిత్రాల ను కటౌట్ రూపంలో ఏర్పాటు చేయడం వల్ల చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది అన్నారు. నిర్వాహకులు షణ్ముఖ మాట్లాడుతూ బాహుబలి భారీ సెట్టింగ్ కు తగ్గట్టుగా ఎగ్జిబిషన్ లోపల కూడా వివిధ షాపింగ్ స్టాల్స్, తినుబండారాల స్టాల్స్ కూడా అంతే ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా పిల్లలను ఆకర్షించే పలు క్రీడా సామాగ్రిని అందుబాటులో ఉంచామని.. నగరవాసులు బాహుబలి సెట్టింగ్ ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆహ్లాద వాతావరణంలో సంతోష క్షణాలను గడపాలని వారు అభిలాషించారు.

## రామ మందిరం నిర్మాణంతో నెరవేరిన కల

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అయోధ్యలో రామ మందిరం నిర్మాణం, రాముని విగ్రహం ప్రతిష్టతో దేశ ప్రజల ఎన్నో ఏళ్ల కళ నెరవేరిందని బిజెపి అనంతపురం అర్బన్ కన్వీనర్ అశోక్ కుమార్, సింగనమల ఇంచార్జ్ డి. రవిరాజ్‌లు పేర్కొన్నారు. అయోధ్యలో మందిరాన్ని ప్రధాని మోదీ ప్రారంభించడానికి స్వాగతిస్తూ వారు సోమవారం నగరంలోని అశోక్ నగర్‌లో ఉన్న హరిహర దేవాలయం పక్కన ఉన్న శ్రీరాములు ఆలయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశమంతా రాముని నామస్మరణ, ర్యాలీలతో మారు మోగిందని తెలిపారు. దేశ ప్రజలకు రాముని జీవితం, ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో ప్రయాణించాలని సూచించారు.

